



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 8, ఆగస్టు, 2025




పోరాట యోధుడు

# అయోధ్యకు అంతిమ వీడ్కోలు

- కంటతడిపెట్టిన చాడా, కూనంనేని, సాబీర్ పాషా
- జనసంద్రమైన రామానుజవరం
- కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు
- నివాళ్లర్పించిన సిపిఐ నేతలు
- వేలాదిమందితో అంతిమయాత్ర

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశృనయాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు అయోధ్య భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. సూర్యపేటలో బుధవారం వేకువ జామున ప్రమాదానికి గురై తుదిశ్వాస విడిచిన ఆయనను ముందుగా ఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయానికి, ఆతర్వాత కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయానికి, అటు నుండి నేరుగా మణుగూరు సిపిఐ కార్యాలయానికి తరలించిన విషయం విధితమే.

2లో



# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

2లో

- రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం
- ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం సూర్య బ్యూరో : ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.



# వర్షాకాలం... జర జాగ్రత్త

- పరిసరాలు వ్యక్తిగత శుభ్రత అవసరం
- కలుషిత నీరు ఆహారం తినొద్దు
- రోగాల బారిన పడితే నిర్లక్ష్యం వద్దు
- ఈ సీజన్ లో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం
- జాగ్రత్తగా ఉండాలంటున్నా వైద్యులు



చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) - వర్షాకాలం... వ్యాధులకు ఆజ్యం పోసే సమయం. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే అనారోగ్యం పాలవుతాం. పరిసరాలు చెత్త చెదరంతో నిండిపోతే దోమలు విజృంభిస్తాయి. దీంతో వివిధ రకాల వ్యాధుల బారిన పడతాం.అలాగే కాలుషిత తాగునీటి వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయి. వానాకాలంలో అనారోగ్యం పాలవకుండా ఉండాలంటే కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

2లో



# రైల్వే కాలనీలో రోడ్డుకు రెండు వైపులా విద్యుత్తు పోల్స్..

- తక్కువ ఎత్తులో విద్యుత్తు వైర్లు ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదాలు...
- నడిరోడ్డుపై విద్యుత్తు పోల్స్,ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలతో కాలనీవాసుల ఇబ్బందులు...
- ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు 7 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్నటువంటి హైదరాబాదు తర్వాత అతిపెద్ద పేరుగాంచిన నగరంగా ఖమ్మానికి మంచి గుర్తింపు ఉంది.ఖమ్మం పట్టణంలోని మొట్టమొదటి కైకొండాయిగూడెం ఒకటవ డివిజన్ కార్పొరేషన్ లో రైల్వే కాలనీలో విద్యుత్తు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది.ప్రధానంగా నగరంలోని ఒకటో డివిజన్ కార్పొరేషన్ రైల్వే కాలనీలోరోడ్డు నెంబర్ మూడు లో విద్యుత్తు పోల్స్ రెండు వైపులా ఏర్పాటు చేయటంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

2లో..

## పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ సంఘీభావ ర్యాలీ



5లో

# పోరాట యోధుడు అయోధ్యకు అంతిమ వీడ్కోలు




మొదటి పేజీ తరువాయి

ఆయన మృత దేహాన్ని సందర్శనార్థం ఉంచి అక్కడ్నుంచి రాత్రి 10 గం.లకు అయోధ్య స్వగ్రామమైన రామానుజవరంకు చేర్చారు. గురువారం అశృనయాల నుడమ బరువెక్కిన గుండెలు, కన్నీటిధారలతో అంత్యక్రియలు జరిగాయి.

### జనసంద్రమైన రామానుజవరం

అయోధ్య స్వగ్రామమైన రామానుజవరం జనసంద్రమైంది. తమ అభిమాన నాయకున్ని చివరి చూపు చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఆయోధ్య మృతదేహంపై ఎర్రజెండా, పూల మాలలు వేసి ప్రియనేతకు కన్నీటి నివాళ్ళు అర్పించారు.రాష్ట్రంతోపాటు జిల్లా నలు మూలల నుండే కాకుండా ఆయనకు సుపరిచితులు సైతం అయోధ్యను కడసారి చూసేందుకు బారులుతీరారు. అయనతో పాటు ఇంతకాలం కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగిన వారు, సమకాలీకులు జోహార్ అయ్యో అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రధానంగా పినపాక నియోజవర్గవ్యాప్తంగా పల్లెలు అయోధ్య వద్దకు కదిలాయి. తాము ఇప్పుడు ఆయా గ్రామాల్లో ఉంటున్నామంటే సిపిఐ పోరాటాల ఫలితమే అని గుర్తు చేసుకుంటూ పార్థీవ దేహాన్ని చూసి బోరున విలపించారు. పలువురి నివాళ్లు – సిపిఐ నేత అయోధ్యకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఆంధ్రప్రదేష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ తో పాటు భద్రాచలం ఎంఎల్ఎ డా. తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎంఎల్ఎస్ఐ రేగా కాంతారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సిపిఐ అనుబంధ మహిళా సంఘం, ఏఐటియూసి అనుబంధ సంఘాలైనహామాలీ, బొగ్గుముఠా సంఘం, సింగరేణి లారీ యూనియన్ నాయకులు, గిరిజన సంఘాలతో పాటు పలువురు ఘన నివాళ్లర్పించారు.

### కంటతడి పెట్టిన నేతలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతదేహాన్ని చూసి సిపిఐ నేతలతో పాటు పలువురు కంటతడిపెట్టారు. ప్రధానంగా సిపిఐ నేతలు చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అదే విధంగా ఆయనతో గతంలో కలిసి పనిచేసి వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు సైతం అయోధ్యతో ఉన్న సంత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఏదైనా ప్రజా సమస్యపై పోరాటాన్ని మొదలుపెడితే ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వదిలి పెట్టేవారు కాదని, ఆ సమస్య కోసం ఎందాకైన తెగించి పోరాటం చేసేవారని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని, కమ్యూనిస్టు పార్టీ మంచి పోరాట యోధున్ని, ఉధ్యమ కెరటాన్ని కోల్పోయిందన్నారు.

### వేలాది మందితో అంతిమయాత్ర

సిపిఐ నేత బొల్లోజు అయోధ్య అంతిమ యాత్ర వేలాది మందితో సాగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల దారిపోవడునా జనం కన్నీటి నిరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో అయోధ్య చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు. డప్పువాయిధ్యాలు, ఎర్రజెండాలు, విప్లవగీతాలు, జన జోహార్లతో అంతిమయాత్ర రహదారి మార్మోగింది.ఏటూరునాగారం–మణుగూరు ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు 40 ఏళ్లపాటు అనేక నిర్భంధాలను ఎదుర్కొని, అనేక ఆటుపోట్ల నడుమ ఈ ప్రాంతంలో బలమైన ఉధ్యమాని నిర్మించిన సిపిఐ నిబంధత గల నేత బొల్లోజు అయోధ్య లేదని నిజాన్ని ఇక్కడి జనం నమ్మలేకుండా ఉన్నారు. మొన్నరాత్రే ఆయనతో చాలా విషయాలు చర్చించామంటూకొందరు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విధివిధాలకు కట్టుబడి పనిచేయాలంటూ దిశా నిర్ధేశం చేశారని సహచరులు చెప్పుకుంటూ కంటపడిపెట్టారు. గతంలో పలుమార్లు ప్రమాదానికి గురై మృత్యుజయుడైనఅయోధ్య సూర్యాపేట ప్రధాన రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో విగత జీవిగా మారారు. అయోధ్య మరణ ఈ ప్రాంత ఉధ్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ నేతలు పిలుపునిచ్చారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






మొదటి పేజీ తరువాయి

కలకత్తాకు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూర య్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, ఉన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలి

### జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు



**బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్ ) –** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో, సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని సూచించారు.ప్రతి విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించే విధంగా చదువుకోవాలని ఆయన అన్నారు. కాంపిటీషన్ పరంగా ఫిజిక్స్ వాలా, క్లాటు, క్లాసులను క్రమం తప్పకుండా ఆన్లైన్లో చూసి నీట్, జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరచాలని ఆయన అన్నారు. తదనంతరం అధ్యాపకులతో సమావేశమును ఏర్పాటు చేశారు. కళాశాల రికార్డులను,తనిఖీ చేసి, సలహాలు సూచనలు తెలిపారు.ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పెరిగినందుకు కృషి చేసిన ప్రధానాచార్యులను, కళాశాల సిబ్బందిని అభినందించారు. అధ్యాపకు లు ప్రతి విద్యార్థి యొక్క హాజరుశాతం పెరుగుదల గురించి ప్రయత్నం చేయాలని, ఫిజిక్స్ వాలా క్లాట్ క్లాసులను తప్పనిసరిగా నిర్వహించాలని, టైం టేబుల్ ప్రకారం క్లాసులు తీసుకో వాలని, ప్రతి ఒక్కరూ తూచ, తప్ప కుండా నియమ నిబంధనలు, పాటించాలని ఆ దేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిచీన్యా, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాకాలం... జర జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి

### దోమలు వల్ల వచ్చే వ్యాధులు

మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గున్య,లాంటి వ్యాధులు వస్తాయి. నీటిలో పెరిగే ఆడ అనాఫినిష్ దోమ వల్ల మలేరియా వ్యాప్తి చెందుతుంది. చలి వణుకుతో కూడిన జ్వరం చెమటలు పడటం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే మురుగు నీటిలో పెరిగే దోమ కాటు వల్ల ఫైలేరియా సోకుతుంది దీనివల్ల కాళ్లు చేతులకు వాపులు వస్తాయి. కాళ్లకు వచ్చిన వాపు దీర్ఘకాలంగా ఉండిపోయే అవకాశం ఉంది. మొదట్లోనే గుర్తించకపోతే జీవితాంతం బంధిస్తుంది.పాత డబ్బాలు,కుండలు, కొబ్బరి చిప్పలు, ఎయిర్ కూలర్, పూలకుండీలు, వాహన టైర్లు, ట్యూబ్ లో ఉన్న నీటి నిల్వల్లో ఏడీస్ దోమ పెరుగుతుంది.ఆ దోమ కాటు వల్ల డెంగ్యూ సోకుతుంది దీనివల్ల ఎముకలు, కండరాళ్లు,కీళ్ల నొప్పులతో కూడిన తీవ్రమైన జ్వరం, చర్మంపై మచ్చలు, చిగుళ్ళు ముక్కు, మలం ద్వారా ఎక్కువ శాతం రక్తం పోతుంది. క్యూలెక్స్ దోమ కాటు ద్వారా మెదడువాపు వ్యాధి బారిన పడతాం. హఠాత్తుగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, వాంతులు స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చిన్నారులలో ఎక్కువగా మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. అలాగే దోమల వల్ల వచ్చే మరో ప్రమాదకవ్యాధి చికెన్ గున్యా,జ్వరం కీళ్లలో భరించలేనంత నొప్పులు వస్తాయి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది.

### కలుషిత నీటి వల్ల

గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్లు లీకేజీ కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది.దీని ద్వారా డయేరియా, కామెర్లు, టైఫాయిడ్, రక్త బంక ,విరోచనాలు, అమీబియాసిస్ లాంటి వ్యాధులు సంభవిస్తాయి.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆహారం తినే ముందు మలమూత్ర విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలి. శుభ్రంగా కడుక్కొని కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లు మూతలు పెట్టని ఆహారాన్ని, కలుషితమైన ఆహారాన్ని తినకూడదు.ఆహార పదార్థాలపై బొద్దింకలు,ఈగలు, దోమలు,వాలకుండ చూసుకోవాలి. రైతులు కూలీలు చెరువులు కుంటలు కాల్వలో పారే నీటిని తాగకుండా ఉండటం మంచిది.

### నివారణ చర్యలు

ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేసుకోవాలి. గుంటలు లోతట్టు ప్రదేశాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇంటి ఆవరణలో ఉన్న పాత రేకు డబ్బాలు, కుండలు,కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, లాంటి వాటిలో నీరు లేకుండా చూసుకోవాలి. దోమలు కుట్టకుండా ఇళ్లల్లో దోమతెరలను వాడాలి.

–ముందస్తు జాగ్రత్తలే రక్ష: డాక్టర్ వీరబాబు ప్రభుత్వ వైద్యులు కొత్తగూడెం.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడే కంటే ముందుస్తూ జాగ్రత్తలు పాటించడం చాలా మంచిది.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవు. వ్యాధుల బారిన పడిన వారు ఆలస్యం చేయకుండా దగ్గర్లో ఉన్న ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవాలి. కలుషిత నీటితో సంభవించే డమేరియా రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి.

# రైల్వే కాలనీలో రోడ్డుకు రెండు వైపులా విద్యుత్తు పోల్స్...

మొదటి పేజీ తరువాయి

ఒకపక్క రెండు వైపుల విద్యుత్తు పోల్స్ ఏర్పాటు కావడంతో విద్యుత్తు వైర్లు తక్కువ వ్యక్తులు ఉండటంతో ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడునడిరోడ్డుపై మూడో లైన్ లో ప్రధానంగా విద్యుత్తు పోల్స్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కాలనీవాసులు రాకపోకలు సాగించే సమయంలోస్కూల్ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు, కాలనీవాసులకు సంబంధించి వివిధ రకాల వస్తువులకు సంబంధించినటువంటి దిగుమతులు ఎగుమతులుకు సంబంధించినటువంటి రవాణా సౌకర్య విషయంలో కూడా వాహనాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా రైల్వే కాలనీ ఐదు ఆరో లైన్ లలో నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను ఏర్పాటు చేయటంతో ఇండ్ల పక్కనే ఇప్పటికే రెండు మూడు కరెంటు పోల్స్ ఉన్నప్పటికీ పక్కనే మరొక ట్రాన్స్ఫార్మర్ దిమ్మ ఏర్పాటు చేయటంతో అక్కడ పక్కన ఉన్నటువంటి ప్రజలు కూడా ఆవేదన వ్యక్తపరిచి ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను తొలగించాలని ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటును ఆపి మరొక పక్కన ఏర్పాటు చేసినప్పటికీ నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కోసం ఏర్పాటు చేసినటువంటి దిమ్మెను తొలగించకపోవడంతో ఆ ప్రాంతవాసులు రేపో మాపో సిసి రోడ్డు పడితే ఇబ్బందులు ఎదురవుతాయని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆ దిమ్మెను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రధానంగా కరెంటు లైన్ లో రెండు వైపులా ఉండటం, తక్కువ ఎత్తులో ఉండటం గతంలో ఈ ప్రాంతంలో బిల్డర్లు ఇల్లు నిర్మించే సమయంలో తక్కువ వ్యక్తులు ఇండ్లను నిర్మించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసినటువంటి విద్యుత్తు పోల్సును కరెంటు శాఖ అధికారులు కూడా వాటినే కొనసాగించటం వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేస్తున్నారు తక్షణమే ఈ ప్రాంత విద్యుత్ శాఖ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి ఏ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తీసుకెళ్లి తక్షణమే ఎత్తైన కరెంటు పోల్స్ ఖమ్మం నగరానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసి ఒకవైపే కరెంటు లైన్ లో ఉండే విధంగా తక్కువ ఎత్తు నుండి ఎత్తైన పోల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని విద్యుత్తు ఉన్నత అధికారులకు ఉన్నత ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సారపాకలో హమాలీ కార్మికులు రేట్లు పెంపు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -** బూర్గంపాడు మండలంలోని సారపాకలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం హమాలీ కార్మికులకు రేట్లు పెంచుకోవడం జరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో సారపాక పచ్చిపులుసు సుబ్బారావు ఐరన్ గోడం దగ్గర వ్యాపారస్తులతో పాటు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని రేట్లు పెంచారు. చర్చల్లో పాల్గొని 2022లో రేట్లు బట్టి 2025లో రేట్లు పెంచుకోవడం జరిగింది. వ్యాపా రస్తులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. సిమెంట్ పాత రేటు బస్తాకి దిగుమతి రూ 6:30 లకు కొత్తగా రూ 7:30 లు,పాత రేటు బస్తా ఎగుమతి రూ 7:30 కు కొత్త రేటు రూ 8:30లు, ఐరన్ ఒక టన్నుకు దిగుమతి పాత రేటు రూ 265లకు గాను కొత్త రేటు రూ 320లు, ఐరన్ ఒక టన్ను ఎగుమతికి పాత రేటు రూ 300, కొత్త రేటు రూ 400, ఐరన్ ఒక కట్ట కు పాత రేటు రూ 20 కు కొత్త రేటు రూ 24లు పెంచారు. సిమెంటు బండి మామూలు పాతది రూ 50లు, కొత్తది రూ 65లు పెంచుకున్నారు. లారీ ఐరన్ మామూలు రూ 80 ఇది పెరగలేదని, పాత రేటే ఐరన్ లారీ నుంచి దిం చితే టన్నుకి పాతది రూ 300లు, కొత్తది రూ 400లు, ఇంకా చిన్న చిన్న రేట్లు పెంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాపార స్తులు పచ్చిపులుసు మనోజ్, వనమా వెంకన్న, తేజ ధనరాజ, శేఖర్,హమాలీ కార్మికులు వీరయ్య, రాములు, శేఖర్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



## ఇల్లందు కోర్టు జడ్జి కీర్తి చంద్రికరెడ్డి

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** గిరిజన హక్కుల దినోత్సవాన్ని పునస్కరించుకొని గురువారం ఇల్లందు కోర్టు ప్రాంగణంలో ఇల్లందు మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి మాట్లాడుతూ పౌరులు తమహక్కులను గురించి తెలుసుకోవడం వలన పని చేసేచోట వివక్షకు, ఆర్థిక అసమానతలకు గురికాకుండా ప్రశ్నించేతత్వం వస్తుందనన్నారు. ముఖ్యంగా మహిళలు శారీరకంగా, లైంగికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, తల్లిదండ్రులు పిల్లలను చదివించే ఆర్థికస్తోమత లేని కారణంగా విద్యాభవిష్యత్తు మధ్యలోనే ఆగిపోవాల్సి వస్తుందని తెలిపారు. వసతిగృహాల్లో ఉండే బాలబాలికలు సరియైన వసతులు లేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఈసందర్భంగా వారు తెలిపారు. ఆర్థికస్తోమత లేని కక్షిదారులకు కోర్టు ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ప్రతిఒక్కరూ చుట్టూపక్కల ప్రాంతాల్లో జరిగే అన్యాయాలు, అక్రమాలపై, వసతిగృహాల వసతులపై మీదృష్టికి వచ్చిన సమస్యలపై మాకు లేఖద్వారా సమాచారం అందించినట్లయితే చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు. అనంతరం కక్షిదారులకు జడ్జి చేతుల మీదుగా మొక్కల పంపిణీ చేసారు. అందరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా జడ్జి కోరినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తికార్తిక్, సీనియర్ న్యాయవాదులు వెంకటనరసయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

## భాజపా నేతలు లక్ష్మణ్ నాయక్, భట్టు రమేష్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నాయక్, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షుడు భట్టు రమేష్ అన్నారు. ఇల్లందు మండల కేంద్రంలో మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఇందిరానగర్ గ్రామపంచాయతీ బూత్ నెంబర్ 89, 110లలో మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు భట్టు రమేష్ లు మాట్లాడుతూ..కేంద్రప్రభుత్వ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ, నరేంద్రమోడీ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు తెలిపి త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా కృషిచేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో భాజపాకు ప్రజలు మద్దతు తెలపాలని, అభివృద్ధి అంటే ఏంటో నేటిపాలకులకు తెలియజెప్పేలా చేసిచూపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ వికాసం బిజెపీ పార్టీతోనే సాధ్యమవుతుందని రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపీ అభ్యర్థులకు అండగా నిలవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు రాంచందర్ నాయక్, శ్రీకాంత్, రాజేష్, నర్సింహారెడ్డి, సతీష్, వీరన్న, పవన్, ఇంద్రకుమార్, రాజా, రజత్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



# మదర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -** బూర్గంపాడు మండలంలోని సందెళ్ళ రామాపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మదర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు ఈ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా ర్థులు తమ చదువులను ఇష్టంగా చదివితే ఉన్నతమైన స్థానాల్లోకి రాగలుగుతారని ఆయన అన్నారు. కృషి,పట్టుదల,అంకితభావంతో ఏ పని చేసినా కూడా అనుకున్న లక్ష్యాన్ని సాధించ వచ్చునని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత మైన లక్ష్యాన్ని చేరుకునే విధంగా శ్రమించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని తమ సంస్థ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. పాఠశాల చదువుతున్న 30 మంది విద్యార్థులు విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెళ్ళ రామాపురం ప్రధానోపాధ్యాయులు మాన్ సింగ్, గ్రామ పెద్దలు రాములు, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, రాము, జంపన్న, శ్రీకాంత్, జోగారావు, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాయకులు దీపాదాస్ మున్షిని, రోహిత్ చౌదరిలను కలిసిన ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం ఢిల్లీలో మూడురోజుల ధర్నా కార్యక్రమాలకు పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ డిల్లీ ఇందిరాభవన్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు దీపాదాస్ మున్షి, జాతీయ నేత కల్నల్ రోహిత్ చౌదరిలను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు ఖాజా గౌస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలు, ప్రస్తుత పరిస్థితులను దీపా, రోహిత్ లకు వివరించారు. ఏఐసీసీ కోఆర్డినేటర్ గా పదవీబాధ్యతలు లభించడం పట్ల దీపాదాస్ మున్షీ, రోహిత్లు హర్షం వ్యక్తం చేసి తనను అభినందించినట్లు ఖాజా గౌస్ మొయినుద్దీన్ తెలిపారు.

# 42% బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

## బీసీ రిజర్వేషన్ ను 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలి

## కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. గురువారం కొత్తగూడెం బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, కాసోజు రామాచారి ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీత లక్ష్మి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42% బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 42% బీసీ రిజర్వేషన్ ను సాధించేవరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** బిసిలకు 42శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా టిపిసిసి పిలుపు మేరకు జంతర్ మంతర్లో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సహచర ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కనకయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. బిసి సమాజం ఆభ్యున్నతికి, జనాభా ప్రకారం వారికి రావాల్సిన 42శాతం రిజర్వేషన్ సాధించేందుకు కేంద్రప్రభుత్వంపై పోరాటం చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి కోరం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బయ్యారం మండల సొసైటి చైర్మెన్ మూల మధుకర్రెడ్డి, నాయకులు భుక్యా ప్రవీణ్ నాయక్, మార్కెట్ చైర్మెన్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# ఇల్లందు మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలనే తీసుకోవాలని హెచ్చరికలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** - ఇల్లందు పట్టణంలోని మి - సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (టిజి టిఎస్) జిల్లా మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమికంగా మి-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేసారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎందుకు ఆ దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మి-సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటనలో భాగంగా కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించబడుతున్నాయా లేదానేది కూడా తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా మి-సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి అని తెలిపారు.

# పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్..

## రూ 2,800 నగదు 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని గండగులపల్లి బైపాస్ రోడ్డు సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ క్రమంలోనే పేకాట ఆడుతున్న వారి దగ్గర నుంచి రూ 2,800 నగదును రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఈ ఐదుగురుతో పాటు మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలుపుతూ వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతానని అన్నారు.

# గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు







## హాజరైన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** పుట్టిన బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించేలా పిల్ల తల్లులకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో భద్రాచల సబ్ కలెక్టర్ కార్యాలయం యందు గురువారం పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, సబ్ కలెక్టర్ మ్రీణాలి శ్రేష్ట, ఐటిడిఏ, పిఓ బి,రాహుల్తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టతపై, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం మంచి కార్యక్రమం అని అన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని మండలాలలో ఉండే ఐసిడిఎస్ సిడిపివోలు అంగన్వాడి టీచర్లు ఆయాలు గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు అవగాహన కల్పించాలని, పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయాలని తెలియజేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డిఆర్డిఏ, లైన్ డిపార్ట్మెంట్లు, సిబ్బంది భాగస్వామ్యంతో గిరిజన గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి జరుగుతున్నాయని తెలిపారు. గర్భిణీ మహిళలు ప్రసవం అయిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు ఆ శిశువుకు తాగించాలని, బిడ్డకు ఆ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని, పుట్టిన పాప ఆరు నెలలు వయసు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఆ తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదన్నారు. అనంతరం 15 మంది గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందించి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ స్వర్ణలత లేనిన, సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు అనసూర్య, చంద్రకళ, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాటి హాస్యం నేడు మచ్చుకైనా కనిపించడం లేదు









## ఆరోగ్యకరమైన హాస్య భరితమైన చిత్రాలు రావాలి...

## సహజ, విలక్షణ, హాస్య నటులు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - ఎందుకలాగా.... లోటాలో చేయి ఎందుకు పెట్టావు రా... ఇలా ఎన్నో ఎన్నెన్నో...హాస్య భరితమైన సన్నివేశాలకు అద్భుతమైన డైలాగులతో ప్రేక్షకులు చేత నవ్వులు పూయించిన రంగస్థల నటులు, సహజ. విలక్షణ.. చలనచిత్ర హాస్యనటులు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ గురువారం కాసేపు.. సూర్యతో. ముచ్చటించారు. మండలంలో మందలపల్లి గ్రామంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం బాధ్యులు, విశ్రాంతి ఉపాధ్యాయులు గట్టుపల్లి సదాశివరావు కు వరసకు సోదరుడైన సినీ నటులు సుబ్బరాయ శర్మ ఆయన నివాసానికి విచ్చేసిన సందర్భంగా పాత్రికేయులతో ముచ్చటించారు. సుమారు 250 చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకులలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన హాస్యబ్రహ్మ జంధ్యాల దర్శకత్వంలో శ్రీవారికి ప్రేమలేఖ చిత్రంతో ఆయన నటనకు పునాది పడింది. జీవనజ్యోతి అనే డ్రామాకు సుబ్బరాయ శర్మ రచన సహకారం అందించి తను స్వీయ దర్శకత్వంలో అప్పటి హాస్య చిత్రాల దర్శక బ్రహ్మ జంధ్యాల డ్రామాలో ఒక వేషం వేశారని తనకు జూనియర్ అయిన జంధ్యాల తన మీద ఉన్న అభిమానంతో శ్రీవారికి ప్రేమలేఖ చిత్రంలో ఒక క్యారెక్టర్ ను సృష్టించి వేషం వేయించారని తెలిపారు. ఆనాటి నుంచి నేటి మెగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాల వరకు ఎన్నో విలక్షణమైన చిత్రాలలో గుర్తింపునిచ్చే క్యారెక్టర్ లను చేశానని దానిలో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వం వహించిన వినోదం, మాయలోడు, మావిచిగురు, ఇలా ఎన్నో చిత్రాలు ఎంతోమంది అనుభవం కలిగిన దర్శకులు వద్ద పనిచేసే భాగ్యం లభించిందన్నారు. ముఖ్యంగా మాతృదేవోభవ చిత్రంలో క్యాన్సర్ వ్యాధికి గురైన నటి మాధవి పిల్లలను దత్తతకు ఇచ్చేందుకు సహకరించే క్యారెక్టర్ కు ఆయనకు ఎంతో గుర్తింపు లభించిందని సుబ్బరాయ శర్మ తెలిపారు. ఈ క్రమంలోనే మహతి క్రియేషన్ అనే సొంత బ్యానర్ ఏర్పాటు చేసి ప్రేక్షకుల అభిరుచి మేరకు షార్ట్ ఫిలిమ్స్ ను కూడా తీశానని ఆయన తెలిపారు. అమెరికాలో రెండు షార్ట్ ఫిలిమ్స్ ను తీస్తే హిందూ దేవాలయాల గొప్పతనాన్ని కొనియాడుతూ తీసిన షార్ట్ ఫిలింకు అమెరికన్స్ బ్రహ్మరథం పట్టారన్నారు. అంతేకాకుండా భారతదేశం గర్వించదగ్గ గొప్ప దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తనే స్వయంగా కలిసి ఆయన దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్న ప్రతి చిత్రంలోను నన్ను నటించాలని కోరారని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 78 ఏళ్ల వయసులో ఇటీవల షూటింగ్ జరుపుకుంటున్న మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభరా చిత్రంలో ఆయనకు మంచి వేషం దొరికిందని అన్నారు. మంచి కథ కథనంతో వస్తున్న విశ్వంభర చిత్రం సూపర్ హిట్ అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే ఆయన సంతానం అయిన బాల పవన్ కుమార్, కిరణ్మయి ఇప్పుడున్న చలనచిత్ర పరిస్థితులకు అనుగుణంగా దూరంగా ఉంచానని అన్నారు. తాను నటించిన రంగులరాట్నం సీరియల్ కూడా పూర్తి కావచ్చిందని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటున్న తన సోదరుడు సదాశివరావు కలవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భాన్ని మర్చిపోలేనని అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉంటే తన తుది శ్వాస వరకు నటిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు.

## సుబ్బరాయ శర్మాను శాలువాతో సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు

రంగస్థల, చలనచిత్ర నటులు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ మందలపల్లి లోని తన సోదరుడు సదాశివరావు నివాసానికి విచ్చేసిన సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నటులు సుబ్బరాయ శర్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తీరిక ఉన్న సమయాలలో ఈ ప్రాంతానికి తప్పకుండా రావాలని ఆయనను కోరారు. సుబ్బరాయ శర్మ నటించిన కొన్ని హాస్య భరితమైన చిత్రాల సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ ఆయనతో పాటు పంచుకున్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పండ్లు మిఠాయిలు అందజేశారు.

# పాలస్తీనా పై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ సంఘీభావ ర్యాలీ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గురువారం నాడు పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం పట్టణంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ వేలాది మందితో జరిగింది. ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల పిలుపు మేరకు వేలాది మంది విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నా CPI, CPM, , మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నడిచారు. వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ 'సేవ్ గాజా' అనే నినాదంతో హెరీరెత్తించారు. వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు. మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు. నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ, ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ, ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురిచేస్తుందనీ వివరించారు. ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలాలపై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసిపిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ర్యాలీలో ఖండించారు. తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలనీ, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలనీ ఈ ప్రదర్శన డిమాండ్ చేసింది. ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్ళు, కాలేజీల నాయకులు మువ్వా శ్రీనివాసరావు, కాంతారావు, వీరారెడ్డి, శేషగిరి, మతీన్, రవిమారుత్, రమణారావు, ప్రసాద్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో IMA అధ్యక్షులు కంబంపాటి నారాయణ రావు, జి.వి.జగదీష్, రవీందర్, నాగమణి, గోపీనాథ్, రహానా, కృష్ణరావు, భారవి లు పాల్గొన్నారు. లాయర్లు జక్కంపూడి నాగేశ్వర రావు, తిరుమల రావు, శేషగిరి, విప్లవ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి CPI కేంద్ర నాయకులు అజీజ్ పాషాగారు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ గారు, పార్టీ నున్నా నాగేశ్వర రావు గారు డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మొక్కా శేఖర్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు గారు, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ గారు, మాస్ లైన్ రాష్ట్రనాయకులు పోటు రంగారావు గారు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు గారు, న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు ఆవునూరి మధు గారు, జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ గారు, జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు జైనూల్ పాషగారు, మహ్మద్ ఇలియాస్ గారు, కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ గారు ఇంకా అనేక మంది ప్రసంగించారు. ఈ ర్యాలీ నిర్వహణలో విద్యార్థి సంఘ నాయకులు రామకృష్ణ, వెంకటేష్, ప్రవీణ్, మస్తాన్లు యువజన సంఘాల నాయకులు బషీర్, శివరామ కృష్ణ, పుల్లయ్య, రాకేష్ మహిళా సంఘాల నాయకులు బండి పద్మ, పోటు కళావతి, ఝాన్సీ, లక్ష్మి పౌర హక్కుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జర్నలిస్ట్ నాయకులు ఏనుగు వెంకటేశ్వర్లు, ఆది నారాయణ, ఖదీర్, జాలాలుద్దీన్, చిర్రా రవి సంఘీభావ కమిటీ సభ్యులు కాకి భాస్కర్, విజయ్, బండారు రమేష్, ప్రసేన్, సీతారాం లు పాల్గొన్నారు.





# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి...

**-విద్యాశాఖకు మంత్రిని నియమించాలి...**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్**



**ఖమ్మం రూరల్ సూర్యా మేజర్ న్యూస్ :**
గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం సంఘం డివిజన్ అధ్యక్షుడు వరుణ్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో పీ.సుధాకర్ మాట్లాడుతూ...విద్యా సంవత్సరం ప్రారం భమై రెండు నెలలు పూర్తయిన ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అధ్యాపకులు లేక విద్యార్థుల చదువు కుంటుపడుతుందన్నారు. ప్రభు త్వం విద్యారంగంపై దృష్టి సారించి విద్యాశాఖకు మంత్రిని కేటాయి ంచ ాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న విద్యారంగానికి ఒరగపెట్టింది ఏమీ లేదని విమర్శించారు.ప్రభుత్వ కళాశాలల్లో,పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించ కపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శీలం ఉ మేష్,హరీష్,డివిజన్ నాయకులు రణధీర్,సమీర్, శశాంత్ పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు 6 నెలలు తల్లిపాలు తప్పనిసరి

**- చింతగూడెం సర్కిల్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పెనుబల్లి మండలం చింతగూడెం సర్కిల్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. చింతగూడెం సర్కిల్ పరిధిలో గల ముత్తగూడెం, తుమ్మలపల్లి, కొండ్రుపాడు, కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం, బయన్నగూడెం, తెలగవరం, కేఎం బంజర్ గ్రామాల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు భాగంగా సూపర్వైజర్ మిరియాల మల్లేశ్వరి సమావేశాలు నిర్వహించారు. గురువారం తెలగవరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో కర్రీ నిర్మల కుమారి, అంజమ్మల ఆధ్వర్యంలో తల్లి బాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి. కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత పాలు పట్టించాలి త్వరగా బిడ్డకు పాలు పట్టించాలి. నవజాత శిశువులు ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తల్లులకు బాలింతలకు గర్భిణీలకు ఆయా అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్ లు తెలియజేసారు. స్థానికంగా లభించే తాజా కూరగాయలను, చిరుధాన్యాలను ఆరోగ్యలక్ష్మి ద్వారా ఇచ్చే ఆహారం, పాలు గుడ్లు తినాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఆహారంగా తీసుకోవాలని వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. తల్లిపాల ప్రాముఖ్యత అవగాహన ర్యాలీ నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకెపి సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు వేడుక..

**-ఏదులపురం మున్సిపాలిటీ 6 వా వార్డు సాయి ప్రభత్ నగర్- 2**

**- సోదర, సోదరిమనులకు ఆహ్వానం.**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్**
ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్ -2 కాలనీ సోదర, సోదరి మనులకులకు ఆహ్వానం వచ్చే ఆదివారం అన గా 10-8-2025 (ఆదివారం) న కాలనీ నుండి మహిళా మణులు అందరూ సమిష్టిగా అమ్మవారికి బోనం సమర్పించు కుందాము అని కాలనీ కమిటీ వారు నిర్ణయించారు. కావున అమ్మవారికి మది నిండుగా బోనం చెల్లించే ప్రతి మహిళా సోదరి కాలనీలో రోడ్ నెంబర్-4(రచ్చ బండ) సెంటర్ వద్దకు ఉదయం 9 గంటలకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి సన్నిధి చేరుకొని బోనం అందరూ కలిసి సమిష్టిగా సమర్పించు కుందాం. ముత్యాలమ్మ తల్లి కృపాకటాక్షాలు మన కాలనీవాసులు అందరి పైన ఉండాలని అమ్మవారిని వేడుకుందాం. ఈ సమిష్టి బోనాల సమర్పణలో కాలనీలో ఉన్న మహిళలందరూ కూడా ముందుకు వచ్చి10-8-2025 ( ఆదివారం)న ఉదయం 9 గంటల వరకల్లా బోనాలు సిద్ధం చేసుకోగలరు. 6వ వార్డు సాయి ప్రభాత్ నగర్ -2, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులు.

# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-కస్తూర్బా గాంధీ కళాశాలను తనిఖీ చేసిన మట్ట దయానంద్.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం ఉప్పలచలక గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. ఉపాధ్యాయుల రోజువారి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించి చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలి

**-సి.పి.యం.పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**-గ్రామీణ వైద్యులపై రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న టీజీఎంసీ దాడులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి : గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలం మారెమ్మగుడి వద్ద ఉన్న దుశ్యంత్ రెడ్డి ఫంక్షన్ హాలు నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా సి.పి.యం. పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , ఖమ్మం నగర బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు , జిల్లా నాయకులు పగడాల నాగరాజు , స్ఫూర్తి సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు %ఽ% తెలంగాణ ఉద్యమనేత కాకి భాస్కర్ , ప్రముఖ సీనియర్ అడ్వకేట్ , తెలంగాణ ఉద్యమనేత మేకల సుగుణారావు , ఐ.యన్.టి.యు.సి. వర్కింగ్ ప్రసిడెంట్ యం.డి. వై. పాషా లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణ అంటూ గ్రామీణ వైద్యులు పేదలకు సేవలు అందిస్తూ వారి మనలను పొందుతూ వస్తుంటే గ్రామీణ వైద్యులపై టి.జి.యం.సి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఎవరో ఒకరు ఇద్దరు చేసిన తప్పులకు గ్రామీణ వైద్యులు అందరూ ఆ నిందను మోస్తున్నారని దీనిపై దృష్టి చారించి సమగ్ర విచారణ జరిపించి అసలైన నికాసైనా గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు . నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ చేస్తున్న దాడులను ఖండించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , కార్యనిర్వహణ సభ్యుడు అనంతారావు వెంకటాచారి లు పిలుపునిచ్చారు . వైద్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి , ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు, సూచనలు చేసి ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి వెన్నుదన్నుగా , అండగా ఉంటున్న గ్రామీణ వైద్యులు నేడు సమాజానికి ఎంతో అవసరం అన్నారు . అందుకే దేశంలో అన్ని ఉద్యమాలు వచ్చాయి కానీ వైద్య ఉద్యమం రాకపోవడానికి కారణం గ్రామీణ వైద్యులే . ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహనను తెలియజేశారు . గ్రామీణ వైద్యులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో 429 , 428 , 1273 లను పునరుద్ధరించాలని , గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను ఇప్పించి చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా గ్రామీణ వైద్యులపై టిజిఎంసి దాడులను ఖండిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు . ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మణికుమార్ , ఎన్ సుదర్శన్ , జి వెంకటరామయ్య , కార్యదర్శి ఇంటూ రి నాగరాజు , ప్రచార కార్యదర్శి బి కృష్ణమూర్తి , సహాయ కార్యదర్శులు చంద్రారెడ్డి , టి రాము , కె. రాములు , యల్. శ్రీనివాసరావు , జి. వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాసరావు , షేక్ హుస్సేన్ మియా , రాయల శ్రీనివాసరావు , ఎండి మహమ్మద్ , సత్యం తదితరులు పాల్గొన్నారు .









# నల్ల బ్యాడ్జీలు ధరించి సింగరేణి ఉద్యోగుల నిరసన

**- సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ వినతి పత్రం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనతో గురువారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శులు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలపై బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఫ్లైడే ఎన్ -1 , 50% పీహెచ్డీల ఎత్తివేత , మెడికల్ బోర్డు పునరుద్ధరణ , సొంత ఇంటి కల , 35 % లాభాల వాటా , నూతన బొగ్గు గనులు , పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ , మారు పేర్ల మార్పు , ప్రమోషన్ పాలసీలు , ట్రాన్స్ఫర్ పాలసీ పునరుద్ధరణ లాంటి సమస్యల పరిష్కారానికి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ కార్మికుల సంక్షేమం కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వక్ , విశ్వేశ్వరరావు , కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి , చంద్రమౌళి , రత్నాకర్ , రఫీ , కిషన్ రావు , రషీద్ , బాలు , పొట్టి కిరణ్ , చంద్రశేఖర్ , వెంకటస్వామి , మురళి , రాజశేఖర్ , కట్ల కృష్ణ , సదానందం , ఏ.రాజేశ్వరరావు , అప్రోచ్ , గుత్తుల నవీన్ , డి.శ్రీనివాస్ , రాజశేఖర్ , జితేందర్ రెడ్డి , యాకూబ్ , నజీర్ , హమీద్ , హనుమంతు , చంద్రగిరి మోహన్ , ఎర్రబెల్లి ఈశ్వర్ , ఈర్ల నగేష్ , దొడ్డపల్లి రమేష్ , బండి రామకృష్ణ , రావుల చంద్రశేఖర్ , గుండె రమేష్ , సంతోష్ , కాల్ మధు , వేణు , భవాని శంకర్ , ఉపేందర్ , అశోక్ , తుమ్మూరు నాగయ్య , దామోదర్ , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ , మహేష్ , ఎల్లం కోరి , సతీష్ రెడ్డి , వినోద్ , అక్బర్ , బాషా , గుడిపల్లి శ్రీనివాస్ , ఆకుల వెంకటేశ్వర్లు , కొమురయ్య , పిచ్చయ్య , ఈ.శ్రీనివాస్ , చంద్రశేఖర్ ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.







# అవెన్యూ ప్లాంటేషన్ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**-ఎంపీడీఓ..యం.యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అవెన్యూ ప్లాంటేషన్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నేలకొండపల్లి ఎంపీడీఓ..యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రం మేజర్ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...మేజర్ పంచాయతీలో దాదాపు కిలోమీటరు వరకు ఇరువైపులా 500 మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచిం చారు.నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ పంచా యతీ పచ్చటి తోరణాలు మాదిరిగానే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు.ప్రతీ మొక్క కు -లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాలోనే మండలం ను ఆదర్శంగా ఉండేలా మొక్కల పెంపకం చేపటాలని సూచించారు. ప్రతీ పంచాయతీకి ఇచ్చిన లక్ష్యంను నెరవేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామపంచాయతీ పెనుబల్లి నాలుగు అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తల్లిపాల అవగాహన కల్పించటం గ్రామపంచాయతీ పరిధిలోని గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అంగన్వాడి టీచర్స్ కృష్ణ కుమారి, ఆయా, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంప్ కార్యాలయంలో నిర్వహించగా, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కూసంపూడి మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ ప్రజలతో మమేకమైన నాయకుడిగా తమకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి.....





**–అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వేడుక లలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ చేనేత కార్మికులు ఉన్న ప్రాంతంలో తాను చిన్న తనం ఉండడం జరిగిందని, మగ్గం వేయాలంటే చాలా ఓపిక ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గద్వాల, నారాయణ పేట, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో మంచి నైపుణ్యత కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని, సిరిసిల్ల ప్రాంతంలో అగ్గిపెట్టలో పట్టే చీర తయారు చేసే నాణ్యత గల చేనేత కార్మికులు కూడా ఉన్నారని అన్నారు. మన ముందుతరాలకు కూడా చేనేత వృత్తి పట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని, మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికతను అంది పుచ్చుకోవాలని అన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. చేనేత రంగం కార్మికులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భద్రత పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న రుణమాఫీ పథకం వంటి వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చేనేత రంగం చెందిన వారికి శిక్షణ అందించి మరింత మెరుగైన ఆదాయం సంపాదించుకునేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చేనేత రంగం ఉందని, ఇది ఒక రకమైన కళ అని అన్నారు. చేనేత చీరలకు మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగి ంచుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచిం చారు.అనంతరం చేనేత కార్మికులకు, నేతన్నలను, చేనేత దినోత ్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొ ందిన విద్యా ర్థిని, విద్యార్థులను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శాలు వాలతో సత్కరించి, మెమోంటోలు అంద జేశారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం .విజయలక్ష్మీ, సంబంధిత అధి కారులు, పాల్గొన్నారు.







# దేశం గర్వించే క్రీడాకారులుగా తయారవ్వాలి

**– సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, జబ్బర్**

**– మూడవ రోజు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లు**

**– చిరకాల మిత్రుడు మతిన్, క్రికెట్ అంటే పిచ్చి ప్రేమ**

**– మతీన్ ను అభినందించిన అతిథులు**

**ఖమ్మం సూర్య స్పోర్ట్స్ న్యూస్**

దేశం గర్వించే క్రీడాకారులుగా ఆటలో రాణించాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి విక్రమ్ అన్నారు. ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతున్న రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 12 స్కూల్ లెవెల్ ట్రోఫీ మూడో రోజు ఉత్కంఠ భరితంగా సాగింది. మొదట క్రీడాకారులతో కరచాలనం చేసుకుని మ్యాచ్లను ప్రారంభించిన విక్రం, జబ్బర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మా ఆప్త మిత్రుడు మతిన్ ఖమ్మం నగరంలో అనేకమంది క్రికెట్ క్రీడాకారులను తయారు చేశాడని అభినందించారు. గత 25 సంవత్సరాలుగా మతిన్ తో ఎంతో అనుబంధం ఉందని, ఈ క్రికెట్ క్రీడలో సృజనాత్మకతను పెంపొందించడానికి మతిన్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇలాగే ముందు ముందు ఎన్నో క్రీడలాడుతూ.., చదువుతున్న పాఠశాలలకు, గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని క్రీడాకారులకు సూచించారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులను క్రీడల్లో రాణించేలాగా ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు ప్రోత్సహిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మిలీనియం స్కూల్ కరెస్పాండంట్ మహమ్మద్జావీద్ అలీ, వండర్ కిడ్స్ స్కూల్ కోరస్పాండంట్ శశిధర్ రెడ్డి, బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరెస్పాండెంట్ అశోక్ రెడ్డి, గుర్రం కాంతా రావు, డాక్టర్ చక్రిస్ కరస్పాండెంట్ చక్రి, నలంద స్కూల్ కరస్పాండెంట్ సూరిబాబు



తదితరులు పాల్గొన్నారు.

**మూడవ రోజు మ్యాచ్ల వివరాలు:**

మొదటి మ్యాచ్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్, డాక్టర్ చక్రి స్కూల్ మధ్య జరగగా ఎస్ఎఫ్ఎస్ స్కూల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డాక్టర్ చక్రి స్కూల్ 8 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన ఎస్ఎఫ్ఎస్ 53 పరుగులు చేసి ఓటమి పాలైంది. 30 పరుగులు చేసిన అభి డాన్ మాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్ లో శ్రీ చైతన్య స్కూల్, న్యూ శ్లోక స్కూల్ మధ్య జరగగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న శ్రీ చైతన్య స్కూల్ మొదట బ్యాటింగ్ చేసిన న్యూ శ్లోక స్కూల్ 8 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 70 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీ చైతన్య స్కూల్ 70పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. 31పరుగులు చేసిన జశ్వంత్ మాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. మూడవ మ్యాచ్ ఎస్ఏ ఆదిత్య స్కూల్, త్రివేణి స్కూల్ మధ్య జరగగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్.ఎ. ఆదిత్య స్కూల్ 8 ఓవర్లలో 54 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన త్రివేణి స్కూల్ 2 వికెట్నష్టపోయి విజయం సాధించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా రిష్యేంద్ర ఎంపికయ్యారు.

## షైన్ హై స్కూల్ లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):**

మండల కేంద్రంలోని స్థానిక షైన్ హై స్కూల్ లో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ వేడుకలలో విద్యార్థునులు, విద్యార్థులకు రాఖీలు కట్టి వారి లక్ష్యాలను, విజయాలను సాధించాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ అన్నా



చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఆత్మీయత ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. తరతరాలుగా వస్తున్న భారతీయ సంప్రదాయంలోని రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, డైరెక్టర్ షేక్ లాల్ మియా, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

**– అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె స్ ).**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన మహాసభలు 2025 ఆగస్టు 25 26 తేదీల్లో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె స్ )జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. గురువారం సత్తుపల్లి పట్టణ కేంద్రంలో ఒగ్గు నాగిరెడ్డి అధ్యక్షతన ఆ సంఘం కల్లూరు డివిజన్ కమిటీ సమావేశం జరిగినది . ఈ సమావేశంలో కొల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ట్రంప్ భారతదేశ వ్యవసాయ రంగాన్ని నష్టపరిచే చర్యలను స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరుతో తీసుకునే చర్యలను వ్యతిరేకించడంలో నరేంద్ర మోడీ లొంగిపోయినాడు మన దేశ రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నాడు . ఇది భారత వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చటానికి ఉపయోగపడుతుంది యంత్రాలు అమ్ముకోవడానికి వ్యవసాయ ఉత్పత్తులు మార్కులు చేసుకోవడానికి స్వేచ్ఛ వాణిజ్యం ఉపయోగపడుతుంది ఈ చర్యలను భారత ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల నాటి పాటలను రద్దు చేయాలని వాటి స్థానంలో కొత్త ట్రాక్టర్లను కొనుగోలు చేయాలని రైతులను ఆశించే విధానాలు వాణిజ్య ఒప్పందాలు రైతులకు వినాశకరంగా ఉంటాయని అన్నారు వ్యవసాయని నాశనం చేసి వ్యవసాయాన్ని నాశనం చేసి భూములను కార్పోరేట్లు కట్టుపెట్టే విధానాన్ని మానుకోవాలన్నారు . అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలన్నారు రైతులు కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు అన్ని రకాల రుణాలు రద్దు చేయాలని అటవీ భూములను కార్పొరేట్ కంపెనీలకు భూపందారం చేసే చర్యలను నిలుపు చేయాలని డిమాండ్ చేశారు . సమావేశంలో రైతాంగ కోసం తన జీవితాన్ని ధారబోసిన స్వామినాథనకు ఈరోజు వారి జయంతి సందర్భంగా స్మరించుకోవడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి యూరియా కొరత లేకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలని కోరినారు ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె స్ )కల్లూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఒగ్గు నాగిరెడ్డి బీరెల్లి లాజర్ కొరస వెంకటేశు నడికుదురు నడికుదురు భాస్కర్ తాటి రాజు బొజ్జ విశ్వనాథం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా బుగ్గ వాగు

**– రాకపోకలకు తీవ్ర అంతరాయం.**





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి బండిపాడు వద్దబుగ్గ వాగు బిడ్జిపై వర్షపు నీరు పొంగి ప్రవహించడంతో గురువారం ఉదయం నుంచి రాకపోక లు నిలిచిపోయాయి.

గత రెండు రోజుల నుండి కురుస్తున్న వరా ్షలకు బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహించడంతో కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం ఉదయం నాలుగు అడుగుల మేర నీరు బిడ్జిపై ప్రవహించడంతో పోలీసులు, అధికారులు, పంచాయతీ సిబ్బందితో సిబ్బంది వాగువద్ద కాపలా ఉంచారు కామేపల్లి ఎస్ఐ బి సాయికుమార్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది. మరియు మండల తాసిల్దార్ సిహెచ్ సుధాకర్. ఎంపీడీవో జి రవీందర్. తదితరులు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తూ ప్రయాణి కులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

# అయోధ్య లేని లోటు పేద వర్గాలకు నష్టం

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి**

**- అంకితభావం,కార్యదీక్ష కలిగిన నేత అయోధ్య**

**-ఎమ్మెల్యే కూనంనేని**



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-**

పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా ఎత్తిన బొల్లోజు అయోధ్య లేనిలోటు పేదవర్గాలు, కార్మికులకు ప్రజలకు తీరని నష్టమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్రెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య సంతాప సభ మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా చాడా మాట్లాడుతూ తాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రోజుల్లో చేపట్టిన ప్రజాపోరుయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంత సమస్యలపై ఆయోధ్య చక్కగ వివరించారని తెలిపారు. పోడురైతులు పడుతున్న పలు సమస్యలను నేరుగా చూపించారని, సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన, వాటిని పరిష్కరించటానికి ఆయన చేసిన కృషి పట్టుదల ఎంతో క్రమశిక్షణతో కూడుకొన్నదన్నారు. అదే క్రమశిక్షణ, నిభద్దతతో పేదల,కార్మికుల, కర్షకుల, అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చటంలో ముందుండి పోరాడిన నాయకుడు అయోధ్య అని, ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కార్యదీక్ష, క్రమ శిక్షణ, నిబద్ధత గలగిన నేత అయోధ్య అన్నారు. 40 ఏళ్లపాటు ఈ ప్రాంతంలో ఉధ్యమాన్ని నిర్మిస్తూ ఎన్నోఆటుపోట్లను సైతం తట్టుకున్నారని, ఆఖరికి నక్సలైట్లతో ప్రాణహానీ ఉందని తెలిసినప్పటికీ జాగ్రత్తలు తీసుకుటూనే పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఒక దశలో అప్పటి ఈ ప్రాంత నక్సలైట్ పార్టీ అయోధ్యను అడువుల్లోనికి తీసుకెళ్లి చంపుతామని, బెదిరించారని, సిపిఐ వల్ల ఈప్రాంతంలో అనేక గ్రామాలు వెలుస్తుండటంతో జనసంచారం పెరిగిఅడవులు తగ్గిపోతున్నాయని, తద్వారా నక్సలైటు ఉధ్యమానికి చోటువచ్చే ప్రమాదం ఉందని, ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ తపాకీ తలపై పెట్టినప్పటికీ జంకు లేకుండా చావనన్న చస్తాను కానీ ఎర్రజెండాను విడిచి వెళ్లే ప్రసక్తే లేదని తెగేసి చెప్పిన ధీశాలి అయోధ్య అని అన్నారు. బూర్గంపాడు నియోజకవర్గం ఉన్నరోజుల నుండి నేటి పినపాక నియోజకవర్గంగా రూపాంతరం చెందిన నాటి వరకు ఆయన పార్టీ కోసం చేసిన కృషి మరువలేదని, ఆ నాటి రోజుల్లో సిపిఐ ఎంఎల్ఎలను గెలిపించడంలో కీలక భూమిక పోషించారని, సింగరేణి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేవారని అన్నారు.అయోధ్య మృతి చెందారనే విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకుండా ఉన్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. ఒకానొక దశలో పాషా కంటతడి ఎదిగిన నేత అయోధ్య అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. సిపిఐ జిల్లామహాసభలు అశ్వారావుపేట లో జరిగిన సమయంలో అయోధ్య మాట్లాడిన తీరు అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. బిటిపిఎస్ ఏర్పాటుకు చేసిన కృషికి, నిర్వాసితులసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పోడు భూములు సాగుదారులకు పట్టాలిప్పించారని, భూ పోరాటాలు చేసి అనేక ఎకరాలు పేదలకు పంచారని, ఈ ప్రాంతంలో పలు గ్రామాలు నిర్మించారని చెప్పుకొచ్చారు.కమ్యూనిస్టు పార్టీ ఓ మంచి నేతను కోల్పోవడం దురదృష్ట కరమని, ఆయన ఆశయాల సాధనకు పాటు పడుతూఆయనచూపిన మార్గాన్ని ఆనుసరించాలని పిలుపునిచ్చారు.





అయోధ్య కుటుంబానికి సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.భద్రాచలం ఎంఎల్ఎ డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సిపిఐ లో మంచి నేతగా గుర్తింపు ఉన్న అయోధ్య లేకపోవడంతో ఆ పార్టీ పోరాటాలని నష్టమే అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పినపాక మాజీ ఎంఎల్ఎ, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక ప్రాంతంలో ఉధ్యమాల నేతగా ఉన్న ఆయోధ్యలాంటి నాయకుడు మృతి చెందడం బాధాకరని చెప్పారు. పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి వారి భవిష్యతు బాటలు వేశారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత సింగరేణి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించారని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ఆయనలేని లోటు సింగరేణి ఓబి కార్మికులకు తీరనిదన్నారు. బొగ్గు ముఠా కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులను కాపాడటంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాట పటిమను గుర్తు చేశారు. రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిస సతీష్ అధ్యక్షతన జరిగినసంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పిర్నాకి నవీన్,బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి పోశం నర్సింహారావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, వట్టం నారాయణ, సిపిఐనాయకులు ముత్యాల విశ్వనాధం, ముత్యాల విశ్వనాధం, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, కె సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరావు, వీశం శెట్టి పూర్ణచంద్రరావు, ఫేహీం, అడుసుమల్లి సాయిబాబు, డి.శంకర్, రావులపల్లి రవి, దుర్గ్యాల సుధాకర్, కిలిమి ఎల్లారెడ్డి, జక్కుల రాజాబాబు, వై రాంగోపాల్, జంగం మోహన్ రావు, సుధాకర్, శ్రీనివాస్, వీరభద్రం, సిద్దెల హుస్సేన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ నిర్లక్ష్యానికి రూ.1,514 కోట్ల నష్టం

**-పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు వృథా, -రాజకీయ లబ్దికోసం ఎన్నికలు వాయిదా వేయడంతో రాష్ట్ర ఖజానాకు గండి -ఈ ఆర్థిక సంవత్సరం కేటాయించిన రూ.1,477 కోట్ల నిధుల్లోనూ కోత ?, -ఓడిపోతామనే భయంతో ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తున్న రేవంత్ సర్కారు**

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



గుత్తా వెంకటేశ్వర్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుఆగస్టు 7 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులివ్వకపోవడంతో స్తంభించిన పాలన గత ఏడాది జనవరి 31వ తేదీన ముగిసిన సర్పంచుల పదవీ కాలం గడువు ముగిసి ఒకటిన్నరేళ్లయినా ఎన్నికలు నిర్వహించని రేవంత్ సర్కారు ఇకనైనా కండ్లు తెరచి తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి గ్రామపంచాయతీలను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అండర్ 14 క్రికెట్ ట్రోఫీలో తొలి విజయం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



కొత్తగూడెం లో బుధవారం నుండి ప్రారంభమైన రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 14 ట్రోఫీలో పెనుబల్లి రమేష్ హై స్కూల్ క్రికెట్ జట్టు ప్రాతినిధ్యం వహించింది. బుధవారం శ్రీ చైతన్య ఖమ్మం జట్టుతో ఆడిన మొదటి మ్యాచ్లో రమేష్ స్కై స్కూల్ జట్టు మూడు రన్స్ తేడాతో విజయం సాధించింది. రమేష్ స్కై స్కూల్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణిత 12 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. జట్టులో బాలమణి కంఠా అత్యధికంగా 27 పరుగులతో రాణించి ప్రత్యతి జట్టుకు 71పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. 71 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన శ్రీ చైతన్య ఖమ్మం జట్టు నిర్ణిత 12 ఓవర్లలో 67 పరుగులు చేసింది. రమేష్ స్కై స్కూల్ జట్టు కెప్టెన్ షేక్ ముజాహిద్ మూడు ఓవర్లు అద్భుత బౌలింగ్ చేసి కేవలం ఆరు పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నది. ఉత్కంఠంగా సాగిన ఆఖరి ఓవర్లో ప్రత్యతి జట్టు ఒక ఓవర్ లో 8 పరుగులు చేయాల్సి ఉండగా అద్భుత బౌలింగ్ తో కేవలం నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చి 67 పరుగులకే కట్టడి ఘన విజయం సాధించారు. బ్యాటింగ్ లో 27 పరుగులతో పాటు ఒక్క వికెట్ తీసిన బాలమణి కంఠ కు ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు దక్కింది.బౌలింగ్ లో బ్యాటింగ్ లో అద్భుత ప్రతిభ కనబర్చిన జట్టు సభ్యులకు కోచ్ మారుతి శ్రీను,రమేష్ స్కూల్ ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

# మంత్రి పొంగిలేటిని శ్రీనివాసరెడ్డి కలిసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**



చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని చేసిన ధర్నాను విజయవంతం గా ముగించు కున్న అనంతరం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యే జారె తో పాటు బీసీ సంఘం నాయకులు ఎర్రగొర్ల రాధాకృష్ణ, ముళ్ళపూడి వెంకటేశ్వ రరావు, పరస వెంకట్, మల్లేల నరసింహారావు, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కమర్తపు వారి నిశ్చితార్థ వేడుకలు

**-ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



నగర కార్పొరేటర్.. కాంగ్రెస్ జిల్లా నాయకులు మరియు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి దంపతుల కుమారుడు తపన్ చేతక్- నిఖితల నిశ్చితార్థం వేడుక హైదరాబాద్ శుభం కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది.. ఈ నిశ్చయ తాంబూల కార్యక్రమంకు విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, నగర కార్పొరేటర్ల రాపర్తి శరత్,కన్నం ప్రసన్న కృష,తోటకూరి శివయ్య తదితరులు వున్నారు..

# అమెరికా అండదండలతో పెచ్చుమీరి పోతున్న ఇజ్రాయిల్.... ఖబర్దార్...

**-భారతదేశంలో ఇజ్రాయిల్ ఉత్పత్తులను బహిష్కరిద్దాం..**
**-పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులను వెంటనే ఆపివేయాలి.., -ఖమ్మం నగరంలో కదం తొక్కిన ముస్లిం మైనారిటీ యువత, పలువురు డాక్టర్లు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాల నేతల నిరసన..**
**-నిరసనకు మద్దతు తెలిపిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
భారతదేశంలో ఇజ్రాయిల్ కు చెందిన ఉత్పత్తులను బహిష్కరిద్దామని, అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై అమానవీయ దాడలకు పూనుకుని లక్షలాదిమంది ప్రజలను పొట్టన పెట్టుకుంటున్న ఇజ్రాఇల్ కు తగిన గుణపాఠం చెప్పే రోజు ఆసన్నమైందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలో పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పలు జర్నలిస్ట్ సంఘాల ముస్లిం మైనార్టీ జేఏసీ సంఘాల నిరసన ర్యాలీలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తన మద్దతు ప్రకటించి ప్రసంగించారు.. ఇజ్రాయిల్ లో భారత రాయబారిని తక్షణమే వెనక్కి తీసుకురావాలని, అదేవిధంగా ఇజ్రాయిల్ రాయబారిని,కూడా ఇక్కడినుంచి పంపించి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ ఉత్పత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోరాదని ఆయన అన్నారు.. భారతదేశం ఇజ్రాయిల్ నుండి ఆయుధాలను కొనుగోలు చేయరాదని, భారత ఆహార ఉత్పత్తులను ఇజ్రాయిల్ కు ఎగుమతి చేయరాదనీ కోరారు.. పశ్చిమాసియా ప్రాంతంలోని పాలస్తీనా పైన గత కొన్ని సంవత్సరాల నుండి యుద్ధం చేస్తూ వేల మంది ప్రజల ప్రాణాలను బలిగొంటున్నదన్నారు...కనీస యుద్ధ నియమ నిబంధనలను పాటించకుండా విచక్షణా రహితంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దేశం బాంబుల వర్షం కురిపిస్తున్నదనిలి ఇది సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..గాజా ప్రాంతం పైన దుర్మార్గమైన పద్ధతుల్లో ఇజ్రాయిల్ యుద్ధ%శీ% చేస్తున్నదని, యుద్ధం చేయడమే సరికాదన్నారు.గాజాలోని పాఠశాలల పైన, హాస్పిటల్స్ పైన పౌర సముదాయాల పైన, ప్రజలకు ఆహారాన్ని అందించే రేషన్ షాపుల పైన ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో చేస్తున్న దాడులను తమ ఆర్ పి వి సంస్థ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఈ దాడుల్లో వేలమంది పాలస్తీనా పౌరులు, పసిపిల్లలు, మహిళలు వృద్ధులు చనిపోతున్నారన్నారు.
ఇప్పటికే ఇజ్రాయిల్ యుద్ధం వలన సుమారు లక్ష మందికి పైగా పాలస్తీనా పౌరులు చనిపోయినట్లు అంతర్జాతీయ సంస్థలు. ప్రకటించాయన్నారు. ఇందులో సుమారు 20వేల మంది పసిపిల్లలు ఉండడం బాధాకర మన్నారు..అమెరికా అండదండలతో మొత్తం గాజా ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్ కుయుక్తులు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. గాజా నుంచి పాలస్తీనా ప్రజలందరూ కూడా



వెళ్లిపోవాలంటూ చేస్తున్న ఆజ్ఞల పట్ల ఆర్ పి వి ఖండిస్తుందన్నారు. గాజా ప్రజలకు బయటి ప్రాంతాల నుండి అందుతున్న సహాయ సహకారాలను ఇజ్రాయిల్ దుర్మార్గంగా అడ్డుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీరు, పాలు,ఇతర ఆహార పదార్థాలను గాజాలోనికి రాకుండా నియంత్రిస్తున్న ఇజ్రాయిల్ తీరు పట్ల తమ సంస్థ ఆర్ పి వి ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. గాజా ప్రజలు కనీసం తాగడానికి నీరు కూడా లేకపోవడంతో దాహంతో చనిపోయేలా ఉన్న దుస్థితి కడు దయనీయమన్నారు.పసి పిల్లలకు పాలు, ఆహార పదార్థాలు అందక ఆకలితో అలమటిస్తూ..ఆస్తిపంజరాలుగా మారిపోతున్న తీరు కన్నీరు పెట్టిస్తుందన్నారు.గత రెండు సంవత్సరాల నుండి ఇజ్రాయిల్ ఇంత దురార్మగ్గంగా అమానవీయ పద్ధతుల్లో పాలస్తీనా అలాగే గాజా ప్రాంతాలపైన దాడులకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు.. ఈ అమానవీయ యుద్ధాన్ని ప్రపంచంలో మానవత్వం ఉన్న ప్రతిఒక్కరూ నిరసించాలని ఆయన విజ్ఞప్తి.చేశారు. ఖమ్మం నగరంలో జరిగిన ప్రజా సంఘాలు, పలు రాజకీయ పార్టీలు పలుఊరు జర్నలిస్ట్ సంఘాలు, ముస్లిం మైనార్టీ జేఏసీ నేతల నిరసన ర్యాలీలో సుమారు 30000 మంది ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు.. ఈ నిరసన ర్యాలీలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ జహంగీర్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, నేలకొండపల్లి మండల ఇంచార్జ్ సుభాని, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజిరుద్దీన్ పాల్గొన్నారు..

# పలువురిని పరామర్శించిన తమ్మినేని వీరభద్రం



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం గురువారం వైరా పట్టణంలో విస్తృతంగా పర్యటించారు, పలువురు పార్టీ సీనియర్ నాయకులను పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు, యోగక్షామాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు, సోమవారం మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ తాండ్ర పెద్ద బ్రహ్మంను పరామర్శించారు. తాండ్ర పెద్ద బ్రహ్మం వయోభారం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి రెండవ కుమారుడు తాండ్ర అమీన్ పార్టీ శాఖ సభ్యులుగా పనిచేస్తున్నారు. అనంతరం పార్టీ వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్ తల్లిదండ్రులు కొంగర సీతారామయ్య, లక్ష్మీ కాంతమ్మలను పరామర్శించారు. వారు ఇటీవల అనారోగ్యానికి వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. తమ్మినేని వారితో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. తమ్మినేని వెంట పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, వైర పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు సమత, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, పైడిపల్లి సాంబశివరావు,
మల్లంపాటి ప్రసాదరావు, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, యనమద్ది రామకృష్ణ, వేల్పుల మైఖేల్, చిట్టోజు నాగేశ్వరరావు, కొంగర జగ్గయ్య, ఏలూరు ప్రభాకర్ రావు, చావా కళావతి, కురుగుంట్ల శ్రీనివాసరావు, వడ్లమూడి మధు, సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వండి సారూ

**-ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ అధ్యక్షులు రత్నతారక రాజన్న , ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు , వినుకొండ శ్రీనివాస్**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు :7**
జిల్లాలోని ఖమ్మం ప్రభుత్వ భావఖానలందు గత నాలుగు నెలలుగా వేతనాలు లేకుండా ఇబ్బంది పడుతున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులు గత రెండు రోజులుగా హాస్పిటల్ నందు ధర్నా నిర్వహించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మేము గెలిపించుకున్న ముగ్గురు మంత్రులు ఏమయ్యారు అంటూ భారీ నినాదాలు చేశారు అందులో భాగంగా అనేకమంది ప్రముఖులు వారిని పలకరించి వెళుతున్నారు కానీ వారు ఏమాత్రం న్యాయం చేయడం లేదని వారు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేశారు మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న మాలాంటి చిన్న ఉద్యోగులను రెక్కల కష్టం మీద ఆధారపడే వారికి న్యాయం జరగడంలేదని మా పరిస్థితులను వారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం మాత్రం శూన్యమే నని అన్నారు మా కార్మికులలో కొందరైతే పసిపిల్లలకు పాల ప్యాకెట్ కొనే పరిస్థితి కూడా లేదని కనీసం రోజు గడవడం కూడా కష్టమేనని కనీసం తినడానికి తిండి నిత్యవసర సరుకులు కొనలేని పరిస్థితిమాలు నెలకు ఉందని వారు తమ ఆవేదన ఇది ఇలా ఉండగా పిల్లలను పాఠశాలల్లో జాయిన్ చేస్తే కనీసం ఫీజులు చెల్లించలేక ఎన్నో అవమానాలకు గురవుతున్నట్టుగా కార్మికులు తెలియజేశారు వివిధ పల్లెల నుండి బతుకు దెరువుల కోసం అద్దె భవనాల్లో ఉంటున్నామని, కనీసం మా మీద కనికరం లేకుండా ఇంటి ఓనర్లు సమయానికి నెల రుసుము చెల్లించక పోతే గృహంలో ఉన్నటువంటి సామాన్లు కూడా బయట విసిరేస్తామని అంటున్నారని అన్నారు మేము ఇంకా ఏ విధంగా బ్రతకాలో అర్థం కావట్లేదని అంటూ వారి గోడు వెళ్ళబోశారు ఈ విషయంలో జిల్లా అధికారిక యంత్రాంగం వెనువెంటనే చర్యలు తీసుకోవాలని కార్మికుల హక్కులను కాపాడ మంటూ వారు లేకపోతే హాస్పిటల్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని ఈ విధంగా కార్మికులు వారి యొక్క విధులు నిర్వహి ంచకపోతే అత్యవసర ఆపరేషన్ విభాగంలో ఉన్నవారికి ఆటంకం కలుగుతుందని ఆపరేషన్ థియేటర్లో శుభ్రపరిచేది పారిశుద్ధ్య కార్మికులేనని వారు లేకపోతే ఎన్నో ఆపరేషన్లు ఆగిపోయే అవకాశం ఉంటుందని తద్వారా ప్రభుత్వ దావఖానాలలో మెరుగైన వైద్యం కోసం వచ్చిన వారికి అత్యవసరమైన వైద్యం అందించే దిశలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని గురువారం జరగవలసిన పది పైన ఆపరేషన్లు పారిశుద్ధ్య కార్మిక సిబ్బంది లేకపోవడం చేత వారి వేతనాలు కోసం ధర్నా చేయడం ద్వారా నిలిపివేసినట్లు సమాచారం ఉందని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ అధ్యక్షుడు రత్న తారక రాజన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు అనంతరం వారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ ఏది ఏమైనా ఇలా కార్మికులు ఇబ్బంది పడకూడదని వారు శుభ్రం చేయకపోవడం వల్ల ఎక్కువ చెత్త పేరుకుపోయి మరుగుదొడ్ల నుండి ఆయ విభాగాల నుండి ప్రభుత్వం ధవఖానాలలో మొత్తం దుర్వాసన వస్తున్నట్లుగా స్వయంగా వారు పరిశీలించినట్లుగా తెలియజేశారు ఇదే కొనసాగితే దావఖానాలలో ఉన్న వారందరూ మరి ఎక్కువ రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని తెలియజేశారు ముమ్మాటికి వీరికి న్యాయం జరగాలని అధికారులు వీరిని పట్టించుకోవాలని మూడు నెలల జీతం వారికి ఇప్పించాలంటూ వారు తెలంగాణ రాష్ట్ర సర్కార్ను కోరారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 08 ఆగష్టు 2025

# జానకిపురం ఉన్నత పాఠశాలలో ఆగిన హిందీ విద్యాబోధన

**-మౌఖిక ఆదేశాలతోనే డిప్యుటేషన్ పై వెళ్లిన హిందీ టీచర్**
**-సంతకాల రిజిస్టర్లో డాష్ లు పెడుతున్న హెచ్ఎం**
**-తనకు ఎటువంటి రాతపూర్వక ఆర్డర్ అంద లేదంటున్న హెచ్ఎం**
**-తాత్కాలికంగా మరొకరిని సర్దుబాటు చేయకపోవడంతో నష్టపోతున్న విద్యార్థులు**




**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**

మండలంలోని జానకిపురం ఉన్నత పాఠశాలలో గత 15 రోజులుగా హిందీ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులకు ఆ సబ్జెక్టు సంబంధించి విద్యా బోధన ఆగిపోయింది . విద్య హక్కు చట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలి. విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా పాఠశాలల్లో పనిచేసే టీచర్లను వేరే చోటకి పంపించకూడదు. ఒకవేళ అత్యవసరమైన పరిస్థితుల్లో ఎక్కువమంది టీచర్లు ఉన్నచోట అక్కడ నుంచి అవసరమైన చోటికి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటి నష్ట నివారణ చర్యలు ఏమీ లేకుండానే జానకిపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడిని మౌఖిక ఆదేశాలపై డిప్యూటేషన్ పై జిల్లా ఉన్నతాధికారులు పంపించడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆ గ్రామంలోని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో మొత్తం 138 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలో అత్యధిక విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాల గా జానకిపురం కు గుర్తింపు ఉంది. విద్యార్థులు ప్రైవేటు బాట పట్టకుండా గ్రామాలలో వారి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో హామీలు ఇచ్చి అడ్మిషన్లు తెచ్చుకున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల వ్యవధిలోని 15 రోజులుగా టీచర్ రాకపోవడంతో విద్యార్థులకు హిందీ పాఠాలు నిలిచిపోయాయి. జడ్పీ సీఈవో దీక్ష రైనా హిందీ భాషను తెలుగులో అనువాదం చేయించుకునేందుకుగాను టీచర్ కావాల్సి ఉండగా అతడు వెళ్లినట్లు తెలిసింది. కానీ మరొక ఉపాధ్యాయుడను జానకిపురం పాఠశాలకు పంపించకపోవడంతో పాటు రాతపూర్వక ఉత్తర్వులు కూడా హెచ్ఎం కు అందలేదు. దీంతో సంతకాల రిజిస్టర్ లో హిందీ టీచర్ పాఠశాలకు రానట్లుగానే డ్యాష్ లు పెడుతున్నట్లుగా హెచ్ఎం తెలిపారు.

హిందీ టీచర్ వేరే చోటకు వెళ్ళినందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాకపోతే మరొకరిని తమ పాఠశాలలో హిందీ చెప్పేందుకు సర్దుబాటు చేస్తే బాగుండేదేనని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. దీనిపై ఎంఈఓ దామాల పుల్లయ్యను వివరణ కోరగా మరొక ఉపాధ్యాయుడుని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, చింతకాని మండలం సీతంపేట పాఠశాల నుంచి వస్తారని తెలిపారు.

## జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**-బౌద్ధక్షేత్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం ను గురువారం సందర్శించారు. బౌద్ధక్షేత్రం ఆవరణం అంతా కలియతిరిగారు.అక్కడ నిర్మాణంలో ఉన్న విశ్రాంతి భవనం ను పరిశీలించారు. చేపట్టనున్న పనుల విషయం పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులతో చర్చించారు.మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు అన్నారు. ఇప్పటికే రేఊ.2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బస కు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం,బౌద్ధ మెడిటేషన్ హాల్,బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే. శిల్పాలు,మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు.మౌళిక వసతులు కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్,కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్,బాలస ముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు.బౌద్ధ స్తూపానికి తిరువను అనుస ంధానం చేసి అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించ వచ్చున్నారు.ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలీ ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీ తో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలని మ్యాప్ సిద్ధం చేయాలని అన్నారు.నిర్వహణ పరిశుభ్రత,రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి,బుద్ధ వనానికి దీటుగా బౌద్ధ స్తూపం అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య,జిల్లా టూరిజం అధికారి సుమన చక్రవర్తి, డి ఈ రామకృష్ణ, నేలకొండపల్లి తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్,మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య పాల్గొన్నారు.



## అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘన సన్మానం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయ నర్సింగ్ హోమ్ దగ్గర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవము సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానీచుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ చేనేత పుట్టుపూర్వోత్తరాలు గురించి మాట్లాడారు. అలాగే సంఘ గౌరవ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం జిల్లాలో ఎవరికి లభించలేదని ఈ జిల్లా నుండి ఎంతోమంది రాష్ట్ర పదవులు పొంది ఇక్కడున్న కార్మికులను గుర్తించలేదని ఈ కులంలో అందరూ ఐక్యమత్యంగా ఉండాలని మన సంఘ సభ్యులను మన కుల బాంధవులను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమానికి జెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి ఈ సమావేశాన్ని విజయవంతం చేసారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించుకోవడం జరిగింది. సన్మానం పొందిన చేనేత కార్మికులు పాతర్ల పాడు గ్రామానికి చెందిన కాటబత్తిని నాగేశ్వరరావు, కోరట్ల నారాయణ.ఈ కార్యక్రమంలో జి. సూర్య ప్రకాష్ రావు, గడదాసు రవిందర్, గజేంద్రుల నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, రచ్చ రామారావు, ఊరుకొండ సైదులు, పంతంగి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు...



## జన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం ఏం మంజూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ సీఐ జన్నారెడ్డి నరసి ంహారెడ్డి సతీమణి శ్రీ రాజ సాయి మందిరం కమిటీ చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జోహార్ వియ్యం బంజర గ్రామంలోని చెన్నారెడ్డి నరసి ంహారెడ్డి నివాసంలో విజయ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసింహారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మ బాబురావు, బోసు, రాజేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11న హెచ్ఐవి ఎయిడ్స్ యూత్ ఫెస్ట్ పరుగు పందెం నిర్వహణ...

**- అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్., ఎన్.వై.కే., జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 11న ఉదయం 7-30 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియంలో పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎయిడ్స్, లేప్రోసి) డాక్టర్ పి. వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ప్రతి కళాశాల నుండి ఇద్దరు చొప్పున పాల్గొనాలని, పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఉదయం 7.00 గంటల వరకు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో తమ పేరును నమోదు చేయించుకోవాలని, పోటీలలో ప్రథమస్థానం గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు 79899-99788, 91771-03193 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని డాక్టర్ వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కి 50 కేజీల బియ్యం వితరణ




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ నందు ఆదరణ పొందుతున్న వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వారికిశాంతి ట్రేడర్స్ యజమాని ఉప్పు సుబ్బారావు, విజయదుర్గ ల కుమారుడు రాకేష్ పుట్టినరోజు సందర్భంగా 50 కేజీల బియ్యం వితరణ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి సుబ్బారావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి ఎదిగాయి




**-ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం**
**-పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**
**-తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు,ఇంటర్,డిగ్రీ కళాశాల లు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం ,నేడు గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి చేరుకున్నాయని , దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం కల్పిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి కేవలం 293 గురుకుల పాఠశాలలు ఉండగా, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో 709 కి పైగా కొత్త గురుకుల పాఠశాలలు కొన్ని ఇంటర్,డిగ్రీ కాలేజీలు ప్రారంభించడం జరిగింది అన్నారు.మొత్తం వెయ్యికి పైగా గురుకులాల్లో సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యా బోధనతో పాటు భోజన, వసతి సదుపాయలు కల్పిస్తుదని,ఐఐటీ,ఐఐఎం,నీట్,దేశ విదేశాలలో క్యాట్,మ్యాట్, సాయుధబలగల పరీక్షలలో శిక్షణ నిస్తూ,కంప్యూటింగ్ కోడింగ్, డేటా సైన్స్, మేషన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిలో గురుకులాలు ప్రత్యేక శిక్షణనిస్తున్నాయని అన్నారు. టి జి పి ఎ వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్‌సారథ్యంలో అసోసియేషన్ కొనసాగుతున్నాయని, అందులో భాగంగాతెలంగాణ గురుకులాలు పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి నియమక పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జీ వరకాల విజయ కుమారి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మతంగి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ముత్యాల.రాజు,సహాయ కార్యదర్శి కొల్లి.వర్మ, ప్రచార కార్యదర్శి దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే!
## - డాక్టర్ శిరీష!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి ఆశ్రమ బాలికల వసతి గృహమును మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష గారు మరియు వైద్య సిబ్బంది సందర్శించి పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న పిల్లలకు ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగినది. మెడికల్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ రక్తహీనత,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన మంచినీరు త్రాగుట, కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా తలుపులకు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయుట వేడివేడి ఆరు పదార్థాలను తీసుకొనుట ఆహార పదార్థాలపై ఈగలు దోమలు వాళ్ల కొండ చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని హాస్టల్ వార్డెన్ గారికి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు హెచ్ ఇ ఓ, రాధాకృష్ణ గారు సూపర్వైజర్, వెంకటరమణ గారు మరియు ఉష హాస్టల్ వార్డెన్ స్వర్ణలత గారు అశ్విని స్టాఫ్ నర్స్ హాస్టల్లోని టీచర్స్ స్టాప్ మరియు పిల్లలు పాల్గొన్నారు

## రాయి గూడెంలో ఘనంగా బోనాల సంబురాలు!

**-బోనాలతోగ్రామ దేవతకు ముత్యాలమ్మకు బోనాలు.**
**-నేత్రపర్వంగా బోనాలతో ఊరేగింపు.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు రాయి గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బోనంను సంప్రదాయకరంగా తయారు చేసి, బోనాలతో అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి, డీజే డాన్సులు ఊరేగింపులతో కనువిందు చేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

## కేటీఆర్‌ను కలిసిన మైనారిటీ నేత గౌసుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి ఆగష్టు 7)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామారావు( కేటీఆర్) ను బీఆర్ఎస్ మైనారిటీ జిల్లానాయకులు కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్ కలిశారు. గురువారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్ జిల్లాలో పార్టీ పరిస్థితి, మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వ వివక్షతను వివరించారు. బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని కార్యకర్తలను ఉత్సహ పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. దీనిపై కేటీఆర్ స్పందించి గౌసుద్దీన్ అభినందించారు. ఈ సందర ్భంగా మల్లారెడ్డి ఇంజనీరి ంగ్ కళాశాల ఇంజనీరింగ్ నభ్యసి స్తున్న గౌసుద్దీన్ కుమార్తె షేక్ మదీనా కౌసర్ ను కేటీఆర్ అభినందించి కళాశాలలో మెస్ చార్జీలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ల్యాఫ్‌ట్యాఫ్‌ను అందజే శారు. కేటీఆర్ దాతృత్వానికి గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి....




**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సాదా బైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి**
**-ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేస్తాం,-కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తుల పరిశీలన జరిగింది, ఆగస్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను జిల్లా స్థాయిలో ర్యాండమ్ గా చెక్ చేయడం జరుగుతుందని, భూ భారతి చట్టం నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని, ప్రతిరోజు రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిపై చేసిన నమునాలో రిపోర్ట్ చేయాలని అన్నారు.డివిజన్ పరిధిలో వెనకబడిన మండలాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మండల తహసిల్దార్ లతో సమీక్షించుకుంటూ రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండేలా చూడాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులలో ముందు నోటీసులు జారీ చేయాలని, అనంతరం నిబంధనల ప్రకారం భూ భారతి చట్టం, సాదా బైనామా గైడ్ లైన్స్ ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. అంతకుముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్లతో సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకొని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అన్నారు.వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏన్కూరు లో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహసిల్దార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇండిపెండెంట్ గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు ఇందిరమ్మ ఇండ్ల తరహాలో లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని, ఆసక్తి అర్హత గల లబ్ధిదారులను వారం రోజులలో ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని





## ఐఎన్టీయూసీ డిమాండ్

### ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో అధికారులకు మెమోరాండాలు అందజేత

### కార్మిక సమస్యలు లేని సింగరేణే ఐఎన్టీయూసీ ధ్యేయం

### ఐఎన్టీయూసీ ఇల్లందు ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** సింగరేణిలో కార్మికులు అనేక ఏళ్లుగా వివిధ సమస్యలతో సతమతమవుతున్నారనీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కార్మికనేత జేవీ నేతృత్వంలో గురువారం ఇల్లందు ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో కార్మికనేత జే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..సింగరేణిలో పేరుకుపోయిన కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, సమస్యల సాధనకై జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ఐఎన్టియుసి గతం నుండి అనేక పోరాటాలు చేస్తున్నదనీ అందులో భాగంగానే నేడు ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లలో నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు మెమొరాండాలు అందజేయడం జరిగిందన్నారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలైన మెడికల్ అటెండెన్స్ రూల్సును మార్చాలనీ, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మికలోకానికి తీవ్రఅన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తున్నదనీ అందువలన ఆబోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, ఏళ్లనాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగుచర్యలు తీసుకోవాలని, కార్మికుడి సంవత్సర జీవితంలో మూడునెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నదని అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీచేయాలని, సింగరేణిలో రానున్న కొద్దిసంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నామని ఈమధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనమని ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్స్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈవిధానాన్ని వెంటనే రద్దుచేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టమ్ మార్చాలని, 35శాతం లాభాలవాటాను వెంటనే ప్రకటించాలని, ఎన్నోఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని, వివిధకారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, విజిలెన్స్ విభాగంలో పెండింగ్లో ఉన్న 3700 కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఏర్పాటుచేసి ఈకేసులను ఒకేసారి పరిష్కరించేలా తగుచర్యలు తీసుకోవాలని, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్నిగనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ యూనియన్ గా తాము యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు తెలియజేశారు. దీనిలో భాగంగానే కార్మికుల దీర్ఘకాలిక 15 సమస్యలపై తమ యూనియన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని, కార్మికసమస్యలు లేని సింగరేణి సంస్థే ఐఎన్టీయూసీ ధ్యేయమని యూనియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. అనంతరం జేకే ఓసీలో గని మేనేజర్ కు నాయకులు, కార్మికులతో కలిసి జేవీ మెమొరాండం అందజేసారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో ఏరియా సీఎంఓకు యూనియన్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో, సిహెచ్పీలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్ ఆధ్వర్యంలో కేఓసీలో భూక్యా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు కార్మికనాయకులు, కార్మికులతో కలిసి మెమొరాండాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాబురావు, ఆనంద్, రాజన్న, రమేష్, ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, మధు, జమీల్, కోసూరి సత్యనారాయణ, కృష్ణమూర్తి, నరేష్, యాదగిరి, వీరన్న, అన్వర్, మహేష్, స్టాఫ్ నర్స్ వేణి, సిహెచ్పీ, జేకే, కేఓసీ, సెక్యూరిటీ, జీఎం కార్యాలయ కార్మిక నాయకులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# బహిరంగ విచారణకు సిద్ధం...



భూమిపుత్ర సొసైటీ సభ్యులు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తెచ్చిన వార్తా కథనాలను తప్పుడు కథనాలని అనడం దుర్మార్గమని చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన భూమిపుత్ర గిరిజన మహిళా సొసైటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.మీడియాలో కథనాలు వచ్చిన తర్వాతనే సొసైటీకి సంబంధించిన పుస్తకాలను రేజింగ్ కాంట్రాక్టర్ కమిటీ సభ్యులకు ఇచ్చారని వారన్నారు.ఇసుక రీచ్ మంజూరు అవడానికి రేజింగ్ కాంట్రాక్టర్ కోట్లు ఖర్చు పెట్టారని అందువల్లనే పుస్తకాలు ఆయన దగ్గర ఉంచాడని సొసైటీ అధ్యక్షురాలు తమతో గొడవ పడడం నిజం కాదా,ఆ. గొడవ పోలీస్ స్టేషన్ వరకూ చేరడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు.గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరగవలసిన విచారణ రేజింగ్ కాంట్రాక్టర్ ఇంటి వద్ద జరగిన విషయం అబద్ధమా, అధికారులు కూడా రేజింగ్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తమను అన్యాయం చేస్తూ తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో అన్యాయం చేస్తున్న వ్యక్తిని అందరి వాడు అని డబ్బులిచ్చి కథనాలు రాయించుకున్నారని మండిపడ్డారు.అక్రమాలు చేసే వ్యక్తులను ఆహా ఓహొా అంటూ రాసే వారు గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని తమ పత్రికల్లో ఎందుకు రాయరని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు సైతం పారదర్శకంగా వ్యవహరించడం లేదని ఈ సందర్భంగా ఆరోపించారు భూమిపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని జిల్లా కలెక్టర్ భద్రాచలం ఐటిడిఏ పిఓ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్, పాత్రికేయులందరి సమక్షంలో బహిరంగ విచారణకు తాము సిద్ధం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్ లో ఉన్న పాత్రికేయులందరూ మొగళ్ళపల్లి వచ్చి వివరాలు తెలుసుకొని తమకు జరిగిన అన్యాయాన్ని బహిర్గత పరచాలని కోరారు.

# ఆదివాసీ హక్కుల సాధనే తమ అంతిమలక్ష్యం

### ఆదివాసీ హక్కుల పోరాట వేదిక నాయకుల వెల్లడి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ల సమీక్షా సమావేశం గురువారం ఉదయం పట్టణంలోని గోవింద్ సెంటర్లో గల పెన్షనర్స్ భవన్లో జరిగింది. గుంపుడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రకమిటీ తరఫున ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, గురకి బాలయ్య, చంద్రమౌళి, నారాయణరావులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం సభ్యుల ఏకాభిప్రాయంతో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ మేరకు రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 24న వరంగల్లోని అంబేద్కర్ భవన్లో సదస్సు జరుగుతుందనీ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు రామటెంకి అశోక్, గుంపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకమిటీ వేదిక ఆధ్వర్యంలో అక్టోబరు 5న ఇల్లందులో గల అయితా ఫంక్షన్ హాల్లో ఐదు వందలమంది పైచిలుకు ఆదివాసీలతో బహిరంగసభ నిర్వహించబడుతుందనీ, ఈసభలో అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు పాల్గొని ప్రసంగిస్తారనీ ఈ సభకు ఆదివాసీ బిడ్డలు అధికసంఖ్యలో హాజరవ్వాలని ఈ సమావేశంలో వేదిక తీర్మానించింది. ఈ వేదికకు ఇకపై రమణాల లక్ష్మయ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశం తీర్మాణాల్లో ఆపరేషన్ కగార్ నిలిపివేయాలనీ, ఆదివాసీలపై మారణహోమాన్ని ఆపివేయాలనీ, ఆదివాసి మహిళలపై అత్యాచారాలను ఆపివేయాలనీ, వనరుల దోపిడీని నిలువరించాలనీ, పర్యావరణాన్ని కాపాడాలనీ, ఆదివాసి ప్రాంతాలలో పోలీసు క్యాంపులను ఎత్తివేయాలనీ పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు రమణాల లక్ష్మయ్య, ముక్తి సత్యం, మెంతెన సంజీవరావు, గుంపిడి వెంకటేశ్వర్లు, రామటంకి అశోక్, సువర్ణపాక సత్యనారాయణ, వట్టం కన్నయ్య, కొప్పుల గీతారెడ్డి, దుర్గారావు, వీరభద్రం, ఎట్టి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 14 నంబర్ బస్తీలో హెల్త్ క్యాంప్ నిర్వహణ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణంలోని 14నెంబర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి హెల్త్ వర్కర్ విమల వారిటీము గురువారం ఉదయం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ మేరకు బస్తీవాసులకు బిపి, షుగర్ టెస్టులు చేసి అవసరమైన వారికి టాబ్లెట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి పాల్గొని ప్రభుత్వ ఉచిత వైద్యసేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరితో పాటు ఉమారాణి, రమ కేశవలాల్, భారత్లాల్, ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది మీనా, లలిత, విమల పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### ఇల్లందు ఏరియా జీఎం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం వి.కృష్ణయ్య అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు సంబంధించి గురువారం జీఎం కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఏరియా జిఎం కార్యాలయంతో పాటు జేకే కాలనీలోని సిఈఆర్ క్లబ్ నందు నిర్వహిస్తున్నామని జియం చేతులమీదుగా గనులలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభకనపరిచిన ఉద్యోగులకు సన్మానం, సింగరేణి పాఠశాల మెరిట్ స్టూడెంట్స్కు సత్కారం చేయడం, అలాగే వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. 15న జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబాలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్ఓటు జియం జాకీర్ హుస్సేన్, కేఓసి పీఓ గోవిందరావు, ఎజియం గిరిధర్రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజిఎం(సివిల్) రవికుమార్, డీజీఎం(యఫ్ ,ఎ) మధుబాబు, డీజీఎం(ఇ,యం) వర్క్ షాప్ నాగరాజు నాయక్, డీజిఎం (ఇ, యం) క్రిస్తపర్, జేకే ఓసి మేనేజర్ పులి పూర్ణచందర్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూల దినోత్సవం పై అవగాహన



అల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్ సమక్షంలో నులిపురుగుల నివారణ దినోత్సవం పై డాక్టర్ సంఘమిత్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులకు మాత్రలు వేయకూడదని ఆశ వర్కర్లను కోరారు. ఈ మాత్రం కారణంగా పిల్లల్లో శారీరకం మానసిక అభివృద్ధి ఉంటుందని, రక్తహీనత నుంచి రక్షింపబడతారని ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, మూడు నుంచి 19 ఏళ్ల చిన్నారులకు ఒక పూర్తి మాత్రను ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.

## మంత్రాలు చేస్తున్నాడనే నేపథ్యంలో వ్యక్తిని చంపిన దారుణం



అల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అల్లపల్లి మండల పరిధిలోని భూసరాయి గ్రామంలో దారుణం మంత్రాలు చేస్తున్నాడని నేపథ్యంలో అతనిపై అనుమానంతో వ్యక్తిని చంపిన వైనం గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సీఐ సత్యనారాయణ, ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ భూసరాయి గ్రామానికి చెందిన ఒక మహిళ మరణానికి కారణమనే అనుమానంతో ఆ మహిళ శవం దగ్గర గురువారం మడకం బీడ రాజు (35) అనే వ్యక్తిని ఆరుగురు గొత్తి కోయ నిందితులు అతనిపై దాడి చేసి చంపారు. ఎస్సై సోమేశ్వర్ పోస్టుమార్టం నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తదనంతరం రాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు





చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)– తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం. మనందరి బాధ్యతగా తీసుకుందాం' అనే నినాదంతో మండలాల్లోని వెంకట తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించాలన్నారు. 6 నెలల వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని అన్నారు. తల్లి పాలపై అపోహలకు లోను కావద్దన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారి ,లక్ష్మి, జ్యోతి ,రమ్య, యశోద పాల్గొన్నారు.

## యానం బైలు పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కేంద్ర బృందం పర్యటన



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాయకారియానం బైలు గ్రామపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు కె. జయంత్, ఎస్.రవిచంద్ర (రీసెర్చ్ ఇన్వెస్ట్ గేటర్స్) పర్యటన జరిగింది. గ్రామ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు, గుడి,చర్చి, గ్రామంలో పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, నిర్వహణ, మరుగుదొడ్ల వినియోగం, చేతుల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యల లో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, ఎంపీఓ చెన్నకేశవరావు, ఏపీవో పోరండ్ల రంగా, టిఏ సైదులు, కార్యదర్శులు మధు, శ్రీనివాస్, బాబురావు, దేవ్ సింగ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో ఏజెన్సీలో గిరిజనులకు గిరిజనేతరులకు తీవ్ర అన్యాయం

**గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ**

**ధరణిలో ఎకరానికి రూ 2500 ఉండగా భూభారతిలో రూ 30 వేలు**

**గతంలో వారసత్వ పట్టాలు ఇచ్చేవారు ఇప్పుడు కుటుంబ పెద్ద చనిపోతేనే భూ బదలాయింపు**

**ఇదెక్కడి న్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– ధరణి స్థానంలో తెచ్చిన భూభారతితో ఏజెన్సీలో గిరిజనులకు, గిరిజనేతరులకు, తీవ్ర అన్యాయం జరుగుతుందని గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తొలగించి భూభారతి పేరుతో తీసుకొచ్చిన చట్టంలో ఏజెన్సీలో ఉన్న గిరిజనలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గిరిజనులకు వారసత్వంగా వచ్చే భూములు, సైతం వారి పేరు మీద ఎక్కించుకునే వెసులుబాటు లేకుండా పోయిందన్నారు. ఎవరైతే భూ యజమాని ఉన్నారో అతను చనిపోతేనే అతని వారసుడికి ఎక్కించే అవకాశం భూభారతిలో కల్పించారని. ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నించారు. అలాగే గతంలో ధరణిలో భూ బదలాయింపు చేసుకుంటే ఎకరాకు రూ 2,500 ప్రభుత్వ చలానా కట్టేవారని. ఈ భూభారతి వల్ల ఎకరాకు రూ 30 వేల నుంచి రూ 33వేల వరకు ప్రభుత్వం చలానా వేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా చేయడం ద్వారా ఎంతో మంది గిరిజనులు తమ భూములకు పట్టాలు కాకా ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే, కాకుండా గిరిజనులకు రైతుబంధు, రైతు బీమా, అందించడం జరిగిందన్నారు. రైతు ప్రభుత్వం అంటే కెసిఆర్ దేనని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు వ్యతిరేకి ప్రభుత్వం అని మరోసారి రుజువైందన్నారు. ఇప్పుడున్న ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఏజెన్సీలో ఉన్న చట్టాలు, రూల్స్, భూములు పై కనీస అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. ఈ భూభారతి రైతుల కోసం తెచ్చినది కాదని. ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి తెచ్చిన భారతి అని ఆరోపించారు. ఇప్పటికైనా ఏజెన్సీలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని. భూభారతిలో మార్పులు తీసుకొచ్చి గిరిజనులకు ఉచితంగా భూ బదలాయింపులు అయ్యేలా సవరణలు చేయాలని, అలాగే గిరిజనేతరులకు కూడా వారసత్వ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

**ఈ నెల 9వ తేదీన ఎఫ్‌సిఐ గోడౌన్, ఎస్ ఆర్ ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ వద్ద వేడుకల నిర్వహణ**

**ఆదివాసీ సంఘాల నేత పూనెమ్ శ్రీనివాస్**



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – ఈనెల 9తేదీన జరుగుతున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆదివాసీ సంఘాల నేత, మాజీ ఎంపీటీసీ పూనెమ్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో గల ఎఫ్‌సిఐ గోడం-ఎస్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యుల ఉపన్యాస సందేశ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం(ఏఈడబ్ల్యు సిపి) ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం వారి ఆర్థిక, హార్దిక సహాయ సహకారంతో జరుగుతున్నందున ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆదివాసీ ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు,అన్ని ఆదివాసీ ప్రజా సంఘాలు, యువజన, విద్యార్థి, మహిళ సంఘాలు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ అనుబంధ సంఘాలు, ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సింగరేణి సి.ఎండిని కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు,**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి సి, ఎండి నీ కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో సింగరేణి భవన్‌లో సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నీవారు మర్యాదపూర్వకంగా కలిశారు. దానితో అనంతరం పలు కార్మిక సమస్యల పై చర్చలు జరిపారు. దానిలో ప్రథమంగా సి,ఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశం లో ఒప్పుకున్న పలు కార్మికుల సమస్యల పై పదిహేను రోజుల్లో సర్కులర్లు యాజమాన్యం విడుదల చేస్తుందని తెలిపారు. దానిలో ప్రథమంగా మైనింగ్, ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్ఫిట్ అయితే వారికి సర్ఫేస్ లో సుటబుల్ జాబ్ ఇవ్వడానికి, ఈపి ఆపరేటర్లకు. డి నుండి సి, సి నుండి బి గ్రేడ్ వారికి వెకెన్సీస్ తో సంబంధం లేకుండా ప్రమోషన్ లు ఇవ్వడానికి, అదేవిధంగా మారుపేర్లు విషయం పై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా ప్రభుత్వం తో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది బోర్డుకి హాజరు అవ్వగా ఐదుగురునీ మాత్రమే అన్ఫిట్ చేశారని, వారికి మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం అందించారు. సమస్యలపై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## సాబీర్ పాషాకు ఘన సన్మానం



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడోసారి సాబీర్ పాషా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణపరిధిలోని ప్రముఖులు భవాని ప్రసాద్, అబిద్ హుస్సేన్, పల్లపోతూ సాయి బాబా, హన్సరాజ్, జకోటియా, ఎం అనీష్ గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు.

# సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి







## ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

### నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపిన కార్మికులు,ఉద్యోగులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ డిమాండ్ చేసారు. దీనిలో భాగంగా ఐఎన్టి యుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సూచన మేరకు, సత్తుపల్లిలోని జే.వి.ఆర్,ఓపెన్ కాస్ట్,కిష్టారం ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి,సి.హెచ్.పి, పి.వి.కే,5 షాఫ్ట్ మైన్, జీ.కే,ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలు ఏరియా వర్క్ షాప్,ఆర్.సి.హెచ్.పి, సివిల్, ఎస్.ఎన్.పి.సి, జి.వి.టి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రెస్క్యూ స్టేషన్,తో సహా ఏరియాలో ఉన్న హెచ్.ఓ.డి,లకు డిమాండ్లతో పొందుపరిచిన మెమొరండం ఐఎన్టియుసి సెంట్రల్, బ్రాంచ్, ఫిట్ కార్యదర్శి,ఆల్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు,ఉద్యోగులు కలిసి మెమొరండం అందజేశారు. ప్రతి ఉద్యోగి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. అనంతరం పి.వి.కే,5 షాఫ్ట్లో జరిగిన కార్యక్రమంలో రజాక్ మాట్లాడుతూ 11 ఏరియాలలో కార్మికులకున్న సమస్యలను 15 డిమాండ్స్, మెమొరండంలో పొందుపరిచి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లకు ఇవ్వడం జరిగిందని, అలాగే స్థానికంగా ఉద్యోగులకు ఉన్న సమస్యలను కూడా డిమాండ్స్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కారుణ్య నియామకాలు ప్రతినెల నిర్వహించాలని,సొంత ఇంటి పథకం కలను నెరవేర్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇన్కమ్ టాక్స్ మూడు నుండి నాలుగు నెలల జీతం ఇన్కమ్ టాక్స్ కట్టడంలోనే సరిపోతుందని , పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని, భూగర్భ గనులు మూతపడే అవకాశం ఉన్నందున రానున్న రోజులలో కొత్త బొగ్గు బావులని సింగరేణి సంస్థతోనే ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉన్న అన్ని హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేసేందుకు స్పెషలిస్ట్ వైద్యులను ఏర్పాటు చేయాలని, అన్ని ఏరియాలలో ఉన్న హాస్పిటల్ లను అప్ గ్రేడ్ చేయాలని, హాస్పిటల్స్లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేటట్టు చూడాలన్నారు. మెరుగైన క్యాడర్ స్కీమ్ని విధానాన్ని ప్రవేశపెట్టి, నూతన ప్రమోషన్ పాలసీ ప్రవేశపెట్టాలని, ఎన్నో రోజులుగా ఊరిస్తున్న ఉద్యోగుల మారు పేర్ల సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. 2024-25 సం"లాభాల వాటా వెంటనే ప్రకటించి, 35% శాతం బోనస్ ఉద్యోగులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. విజిలెన్స్ లో ఉన్న పెండింగ్ కేసులన్నీ త్వరగా పూర్తి చేయాలని, వివిధ కారణాల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారికి మరో అవకాశం కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్, రెస్ట్ రూమ్ లో ఏర్పాటు చేయాలని, పేర్కొన్న వివిధ డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూటిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు మేంగాని అశోక్, తీగల క్రాంతి కుమార్,కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎన్.రామారావు,గోపు కుమారస్వామి,ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి,జి.బాలాజీ, పి. నాగేశ్వరరావు,కే.నట్రాజ్,డి.శంకర్ బాబు, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, కిషోర్,బొద్దుల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్, బొజ్జ వెంకటస్వామి, కృష్ణ, సాగర్, చందులాల్, జయరాజ్,ఉమేష్, కే కుమార్, జయరాం, హనోక్ రాజ్, రమేష్, వీరభద్రం, సీతారాముడు, త్రిపాఠి, భాను కమల్, విజయ్, లెనిన్ బాబు, ప్రసాద్, ఉమర్, కిషోర్, కృష్ణ, నాగుల శంకర్, సంపత్, కే నాగేశ్వరరావు, నజీర్, నవీన్, అన్వర్, హమీద్, వెంకట్ స్వామి, రాజశేఖర్, రెడ్డి, ఈశ్వర్, కాజా పాషా, కొప్పుల కుమార్, సలీం, సందీప్, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, డీలర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి బిజెపి అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం





**చుంచుపల్లి సూర్య (మేజర్న్యూస్) -** మండలంలోని విద్యానగర్ కాలనీ (పోలింగ్ బూత్ నెం. 206, 207)లో మండల అధ్యక్షులు బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు హాజరయ్యారు. ముందుగా ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాల పంపిణీ, డోర్ స్టిక్కర్లు అంటించారు. అదేవిదంగా ఇంటింటికి తిరిగి ప్రచారంలో భాగంగా వాసుదేవరావు ప్రజలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ పథకాల గూర్చి వివరించడమే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ విఫలతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బిజెపి పాలనలో గ్రామలు అభివృద్ధి చెందాయని వివరించారు. గ్రామాల్లో 17.3 లక్షలకు పైగా వీధిదీపాల ఏర్పాటు, 100% ఇళ్లకు తాగునీరు, 31.27 లక్షల మరుగుదొడ్లు ఇంటింటికి ఎల్ఈడి బల్బుల పంపిణీ చేసినట్లు తెలిపారు. 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల లబ్ధిదారులకు ఉచిత బియ్యం అందజేసిందన్నారు. మహిళాల కోసం ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు బిజెపి తోటే సాధ్యమని తెలిపారు. రామగుండం ఎరువుల కర్మాగార పునరుద్ధరణ,ఎయిమ్స్ సమ్మక్క సారక్క, గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ మిల్కు మద్దతు, వందే భారత్ రైళ్ల కేటాయింపు జరిగాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని, మోడీ పరిపాలన విధానంలో అభివృద్ధి యాత్రను కొనసాగించాలి అంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నగంటి రాజు, జనరల్ సెక్రటరీ బుర్ర సతీష్, మాజీ మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు జల్లాపురం శ్రీను, గొడుగు శ్రీధర్, బడే రమేష్, సుప్పరి క్రాంతి, తుంపురు శివ, కృష్ణారెడ్డి, గుంపుల మహేష్, భూపతి రమేష్, మహంకాళి శంకర్, బానోత్ చంద్రమౌళి, జానకిరామ్, అన్ని పాసి పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ పథకాలపై బిజెపి నాయకుల విస్తృత ప్రచారం

### రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల్లో కేంద్ర ప్రోత్సాహం ఉంది

### పార్టీల కతీతంగా పథకాలు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమైంది

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన చిలుకూరి రమేష్,దొడ్డా అరుణ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై గురువారం మండల కేంద్ర ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న దుకాణదారులు,ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలుపుతు కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పేద ప్రజల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. దేశ రైతాంగానికి ఎరువులను సబ్సిడీపై అందిస్తుందని,ప్రతి వ్యక్తికి నెలకి 5 కేజీలు బియ్యం ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రైతులకు బీమా ఇన్సూరెన్స్ పథకాలు,గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంతో పేదలకు పని దినాలను కల్పిస్తూ,గ్రామాల్లో సిసి రోడ్లు,గ్రామపంచాయతీ నూతన భవనాలు నిర్మించిందన్నారు. పేద ప్రజలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్ ను అందించిందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇండ్లను మంజూరు చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర అమలు చేస్తున్న పథకాలను కేంద్ర ప్రోత్సాహంతోనే ఇస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలో లేకునా..తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తున్నారని,ఈ పద్ధతి సరైంది కాదని,అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకొని గొప్పలు చెప్పుకుంటుందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, లేనియడల ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెపుతారని బిజెపి కిసాన్ మోర్చారాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, గిరిజన మోర్చా దొడ్డ అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్తె ల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, బాలకిషన్, గుగులోత్ రాంబాబు, భూక్య రవి, సిరిపురపు గోపాలరావు, నర్వినేని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం మోదీని గద్దె దింపే వరకు పోరాటం

### ఢిల్లీ ధర్నాలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు





**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) -** బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని తమ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వెనుకబడిన వర్గాల ప్రజలు సమర్థిస్తున్నారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. ఢిల్లీలో జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రక్రియ ఆమోదంపై జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలతో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో చేపట్టిన ధర్నాతో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు వణుకు మొదలైందని, కావాలనే బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు చేద్దామంటే ముస్లింల పేరుతో మత విద్వేషాలు చేస్తూ బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని నాగా సీతారాములు ధ్వజమెత్తారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 8, ఆగస్టు, 2025

# కారుణ్య నియామకాల ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు పద్మావతి ఖని మైన్, ఏరియా వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన,మరణించిన ఉద్యోగుల వారసులు 8 మందికి పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించారు. అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఈ,ఎం), ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, పద్మావతి ఖని సంక్షేమ అధికారి ఎం.డి. షకీల్ సంబంధిత క్లర్క్ అల్లి.విల్సన్, కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం అందుకున్న సింగరేణి సీపీఆర్ ఓ సుభాని






## సీఎండీ బలరామ్ అభినందనలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్ఠాత్మక డాక్టర్ సి. వి నరసింహారెడ్డి- పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభానికి ప్రదానం చేసి సన్మానించారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు

ఎస్ డి ఎం సుభానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి అన్నారు. గురువారం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆగస్టు 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సహకారంతో స్థానిక వైద్య శాఖ ఆధ్వర్యంలో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆగస్టు 11వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 01 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు 46 ప్రభుత్వ పాఠశాలలు, 07 ప్రైవేట్ పాఠశాలలు, 57 అంగన్వాడీ కేంద్రాలలో మొత్తం 6208 మంది పిల్లలకు మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 11వ తేదీన అనారోగ్య కారణాలతో మాత్రను వేయించని పిల్లలకు ఆగస్టు 18న మాప్ అప్ రౌండ్ లో వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రమాదేవి, రురావత్ రమాదేవి, ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి సుజాత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ పరిధిలో రోడ్డు నిర్మాణ భూమిని పరిశీలించిన డిఎఫ్ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదే శాల మేరకు ఎర్రుపాలెం మం దలం పరిధిలోని భీమవరం నుండి కాచవరం వరకు, అయ్యవారిగూడెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు నిర్మించనున్న రోడ్లకు సంబంధించి ఫారెస్ట్ పరిధిలో ఉన్న భూములను డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ పంచాయతీరాజ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ రెండు రోడ్లకు ఫారెస్ట్ పరిధిలోని భూమిలో రోడ్ నిర్మాణం కొరకు అనుమతి మంజూరు కోసం పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి డీఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్ జాయింట్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ మహేష్,ఎఫ్ డి ఓ వెంకన్న, ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, జెఈ నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు,ఫారెస్ట్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలును పంపిణీ చేసిన బొగ్గుల గోవర్ధన్ రెడ్డి




**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని వెంకటాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి వితరణతో గురువారం నోటు పుస్తకాలను అందించారు. సుమారు 20వేల రూపాయల విలువ కలిగిన నోటు పుస్తకాలను బొగ్గుల గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పేద విద్యార్థులకు సహాయం చేయటం ఎంతో ఆనందాన్నిస్తుందని, గ్రామాల్లోని పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ బూస్పల్లి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, బూసుపల్లి జగన్మోహన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, రత్నమ్మ,వ్యాయామ ఉపాధ్యాయులు తల్లపరెడ్డి గోపిరెడ్డి, రాజు, నాగరాజు, శేష రుగ్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే కాలనీలో రోడ్డుకు రెండు వైపులా విద్యుత్తు పోల్స్...

**-తక్కువ ఎత్తులో విద్యుత్తు వైర్లు ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదాలు...నడిరోడ్డుపై విద్యుత్తు పోల్స్,ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలతో కాలనీవాసుల ఇబ్బందులు...ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.**

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు 7**





తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్నటువంటి హైదరాబాదు తర్వాత అతిపెద్ద పేరుగాంచిన నగరంగా ఖమ్మానికి మంచి గుర్తింపు ఉంది. ఖమ్మం పట్టణంలోని మొట్టమొదటి కైకొండాయిగూడెం ఒకటవ డివిజన్ కార్పొరేషన్ లో రైల్వే కాలనీలో విద్యుత్తు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. ప్రధానంగా నగరంలోని ఒకటో డివిజన్ కార్పొరేషన్ రైల్వే కాలనీలోరోడ్డు నెంబర్ మూడు లో విద్యుత్తు పోల్స్ రెండు వైపులా ఏర్పాటు చేయటంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకపక్క రెండు వైపుల విద్యుత్తు పోల్స్ ఏర్పాటు కావడంతో విద్యుత్తు వైర్లు తక్కువ వ్యక్తులు ఉండటంతో ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడునడిరోడ్డుపై మూడో లైన్ లో ప్రధానంగా విద్యుత్తు పోల్స్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కాలనీవాసులు రాకపోకలు సాగించే సమయంలోస్కూల్ బస్సులు,కార్లు,ద్విచక్ర వాహనాలు,కాలనీవాసులకు సంబంధించి వివిధ రకాల వస్తువులకు సంబంధించినటువంటి దిగుమతులు ఎగుమతులకు సంబంధించినటువంటి రవాణా సౌకర్య విషయంలో కూడా వాహనాలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా రైల్వే కాలనీ ఐదు ఆరో లైన్ లలో నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను ఏర్పాటు చేయటంతో ఇండ్ల పక్కనే ఇప్పటికే రెండు మూడు కరెంటు పోల్స్ ఉన్నప్పటికీ పక్కనే మరొక ట్రాన్స్ఫార్మర్ దిమ్మ ఏర్పాటు చేయటంతో అక్కడ పక్కన ఉన్నటువంటి ప్రజలు కూడా ఆవేదన వ్యక్తపరిచి ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను తొలగించాలని ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటును ఆపి మరొక పక్కన ఏర్పాటు చేసినప్పటికీ నడిరోడ్డు మీద ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కోసం ఏర్పాటు చేసినటువంటి దిమ్మెను తొలగించకపోవడంతో ఆ ప్రాంతవాసులు రేపో మాపో సిసి రోడ్డు పడితే ఇబ్బందులు ఎదురవుతాయని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆ దిమ్మెను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రధానంగా కరెంటు లైన్ లో రెండు వైపులా ఉండటం,తక్కువ ఎత్తులో ఉండటం గతంలో ఈ ప్రాంతంలో బిల్డర్లు ఇల్లు నిర్మించే సమయంలో తక్కువ వ్యక్తులు ఇండ్లను నిర్మించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసినటువంటి విద్యుత్తు పోల్సును కరెంటు శాఖ అధికారులు కూడా వాటినే కొనసాగించటం వల్ల ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేస్తున్నారు. రెండు వైపులా విద్యుత్తు పోల్స్ తో పాటు కరెంటు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకునే అవకాశం లేక ప్రకృతిని ఆస్వాదించే అవకాశం లేక ప్రజలు ఈ ప్రాంత కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే ఈ ప్రాంత విద్యుత్ శాఖ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి ఏ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తీసుకెళ్లి తక్షణమే ఎత్తైన కరెంటు పోల్స్ ఖమ్మం నగరానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసి ఒకవైపే కరెంటు లైన్ లో ఉండే విధంగా తక్కువ ఎత్తు నుండి ఎత్తైన పోల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని విద్యుత్తు ఉన్నత అధికారులకు ఉన్నత ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వామ్మో.. ఏం వాన.. హైదరాబాద్‌లో ఎటుచూసినా నీరే.. బయటకు రావొద్దు..

**హైదరాబాద్-సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్ వాసులూ.. బిగ్ అలర్ట్.. ఎటుచూసినా నీళ్లే.. కుండపోత వర్షంతో నగరం అంతా నీటిమయమైంది.. గురువారం రాత్రి.. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.. దారి కనిపించలేనంతగా కురిసిన వానతో.. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది..
హైదరాబాద్ వాసులూ.. బిగ్ అలర్ట్.. ఎటుచూసినా నీళ్లే.. కుండపోత వర్షంతో నగరం అంతా నీటిమయమైంది.. గురువారం రాత్రి.. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.. దారి కనిపించలేనంతగా కురిసిన వానతో.. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో, పంజాగుట్ట, అమీర్‌పేట, %ూ=% నగర్, షేక్ పేట, మణికొండ.. ఇలా అన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది.. పలు ప్రాంతాల్లో గాలి దుమారం బీభత్సం సృష్టించింది.. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది.. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. భారీ వర్షాల నేపథ్యంలో మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి..



అయితే.. అర్ధరాత్రి వరకూ వర్షం కురిసే అవకాశం ఉందని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ జారీ చేశారు. ఇళ్లల్లో ఉన్న వారు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అన్నిశాఖలకూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పబ్లిక్‌కి సూచించారు.